

16లో

## పరిశ్రమలకు అధికారులు సకాలంలో అనుమతులు జారీ చేయాలి : కలెక్టర్ తేజస్ నంద్

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 17 జనవరి 2026 16 పేజీలు



అక్రమాల వలయాన్ని ఛేదించిన పోలీసులు

రంగంలోకి ఏసీబీ, సైబర్ విభాగాలు

అక్రమార్కుల మెడకు బిగుస్తున్న ఉచ్చులు

15 మంది అరెస్టు.. మరో 9 మంది పరారీ

రూ.3.90 కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి

1,080 పత్రాల్లో అవకతవకలు

# బస్వరాజే అసలు సూత్రధారి

## ధరణి కుంభకోణంలో భారీ గుట్టు రట్టు

2లో

యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త): ధరణి,భూభారతి రిజిస్ట్రేషన్ వ్యవస్థలోనే లొసుగులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొట్టిన కుంభకోణం గుట్టు ఎట్టకేలకు రట్టయింది. జనగామ, యాదాద్రి జిల్లాలను కుదిపేసిన రూ.3.90 కోట్ల కుంభకోణంలో అసలు సూత్రధారి పసునూరి బసవరాజుగా పోలీసులు నిర్ధారించారు. మొత్తం ముఠాలోని 15 మంది నిందితులను అరెస్టు చేయగా, మరో 9 మంది పరారీలో ఉన్నారు. కేసు తీవ్రత దృష్ట్యా ఏసీబీ, సైబర్ సెక్యూరిటీ విభాగాలు దర్యాప్తులోకి దిగాయి.

# ఆస్తులు... దాస్తే దాగవు

ఏఐ సాంకేతికతో ఇందిరమ్మ ఇళ్ల అనర్హుల గుర్తింపు.. పట్టేస్తున్న ఆధార్ లింక్



2లో

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ఆధునిక ఏఐ(కృత్రిమమేధస్సు) సాంకేతికతను వినియోగిస్తోంది. ఆస్తులు ఉన్నప్పటికీ దాచిపెట్టి లబ్ధి పొందాలని యత్నిస్తున్న అనర్హులను గుర్తించడంలో ఈ సాంకేతికత కీలకంగా మారింది. ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న భూ రికార్డులు, రిజిస్ట్రేషన్ డేటా, వాహనాల వివరాలు, బ్యాంకు ఖాతాలు, విద్యుత్ కనెక్షన్లు వంటి సమాచారాన్ని ఆధార్ నంబర్‌తో అనుసంధానం చేసి ఏఐ సాఫ్ట్‌వేర్ ద్వారా విశ్లేషణ చేపడుతున్నారు. దీంతో ఒకే వ్యక్తి లేదాకుటుంబానికి సంబంధించిన ఆస్తుల పూర్తి వివరాలు సులభంగా వెలుగులోకి వస్తున్నాయి.ప్రత్యేకంగా ఆధార్ లింక్ ప్రధాన ఆయుధంగా మారింది. ఆధార్ ఆధారంగా కుటుంబ సభ్యుల పేర్లపై ఉన్న భూములు, ఇళ్లు, కమర్షియల్ స్థలాలు, వాహనాలుగుర్తించడంతో పాటు, గతంలో ఇతర గృహ పథకాల లబ్ధి పొందారా లేదా అన్న అంశాన్ని కూడా సాంకేతికంగా పరిశీలిస్తున్నారు.

# క్రీడా సంగ్రామానికి సర్వం సిద్ధం




2లో

నేడు ప్రారంభించనున్న సీఎం కప్

ఐదు స్థాయిల్లో క్రీడా పోటీలు

రూరల్ టు గ్లోబల్ నినాదంతో క్రీడల నిర్వహణ

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యం కలిగిన ఎంతోమంది క్రీడాకారులు ఉన్నారు. సరైన ప్రోత్సాహం లేక నైపుణ్యాలు ప్రదర్శించలేకపోతున్నారు. పరిస్థితులు అనుకూలించక కొందరు అంద వచ్చిన అవకాశాలను ఉపయోగించుకోలేక మరికొందరు క్రీడల్లో వెనుకబడి పోతున్నారు. విద్యాసంస్థల్లో సైతం చదువుకే అధిక ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో క్రీడలపై విద్యార్థులు ఆసక్తి చూపని పరిస్థితి నెలకొంది. దీంతో ఎంతోమంది విద్యార్థులు క్రీడా నైపుణ్యాలు ఉన్నప్పటికీ చదువుతూనే సరిపెట్టుకుంటున్నారు.

# క్రీడా సంగ్రామానికి సర్వం సిద్ధం

**నేడు ప్రారంభించనున్న సీఎం కప్**

**ఐదు స్థాయిల్లో క్రీడా పోటీలు**

**జిల్లాస్థాయిలో 29, రాష్ట్రస్థాయిలో 44 క్రీడల్లో పోటీలు**

**ఈనెల 17 నుంచి 22 వరకు గ్రామస్థాయి పోటీలు**

**విద్యార్థులకు అవగాహన కల్పించిన వ్యాయామ ఉపాధ్యాయులు**

**మండల స్థాయిలో పూర్తయిన అవగాహన ర్యాలీలు**

**రూరల్ టు గ్లోబల్ నినాదంతో క్రీడల నిర్వహణ**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యం కలిగిన ఎంతోమంది క్రీడాకారులు ఉన్నారు. సరైన ప్రోత్సాహం లేక నైపుణ్యాలు ప్రదర్శించలేకపోతున్నారు. పరిస్థితులు అనుకూలించక కొందరు అంద వచ్చిన అవకాశాలను ఉపయోగించుకోలేక మరికొందరు క్రీడల్లో వెనుకబడి పోతున్నారు. విద్యాసంస్థల్లో సైతం చదువుకే అధిక ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో క్రీడలపై విద్యార్థులు ఆసక్తి చూపని పరిస్థితి నెలకొంది. దీంతో ఎంతోమంది విద్యార్థులు క్రీడా నైపుణ్యాలు ఉన్నప్పటికీ చదువుతూనే సరిపెట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు గ్రామీణ ప్రాంతాల్లో సైతం క్రీడల నిర్వహణకు తెరలేపింది. వివిధ క్రీడల్లో పోటీలను నిర్వహించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి విద్యార్థులు క్రీడల్లో ఎదిగేలా చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ ప్రారంభించేందుకు యువజన క్రీడల అభివృద్ధి శాఖ ఏర్పాట్లు సిద్ధం చేసింది. సీజన్2 సీఎం కప్ 2025 పోటీలు నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు. ఇప్పటికే గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రీడాకారులకు క్రీడల పట్ల అవగాహన కల్పించారు. షెడ్యూల్ కూడా విడుదల చేసింది. గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసి వారు అంతర్జాతీయ స్థాయి వరకు ఎదిగే విధంగా పోటీలను నిర్వహిస్తున్నట్లు యువజన క్రీడల అభివృద్ధి శాఖ అధికారులు పేర్కొంటున్నారు. జిల్లాస్థాయిలో 29 క్రీడలు, రాష్ట్రస్థాయిలో 44 క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించేందుకు కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్(బాల, బాలికలు) విభాగాలతో పాటు ఓపెన్ రిక్రియేషన్ గేమ్స్(పిల్లలు ఇతరులు) కు ప్రాధాన్యత ఇస్తున్నారు. గ్రామస్థాయిలో ఈనెల 17 నుంచి 22 వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తారు. మండల స్థాయిలో ఈనెల 28 నుంచి 31 వరకు, నియోజకవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు, జిల్లాస్థాయిలో ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు వివిధ క్రీడల్లో పోటీలు ఉంటాయి. రూరల్ టు గ్లోబల్ అనే నినాదంతో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులు ప్రపంచ ఛాంపియన్స్ గా తయారు కావాలని లక్ష్యంతో ప్రభుత్వము ఈ క్రీడలను నిర్వహిస్తుంది. పారా గేమ్స్, మల్ల కంబ్, అథ్లెటిక్స్, ఆర్చరీ, బ్యాడ్మింటన్, బాక్సింగ్, సిమ్మింగ్, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్, లాన్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, జిమ్నాస్టిక్స్, షూటింగ్, వాలీబాల్, కబడ్డీ, కోకో, సేవకుతక్రా, చెస్, బేస్బాల్, నెట్ బాల్, కిక్ బాక్సింగ్, సైక్లింగ్, రోయింగ్, స్క్వాష్ రాకెట్, కానోయింగు, ఉష, అత్యపత్య, పవర్ లిఫ్టింగ్, సాఫ్ట్ బాల్ తైక్వాండో, స్విమ్మర్స్, జూడో, కరాటే, యోగా, స్కేటింగ్, ఫెన్సింగ్, పికిల్బాల్, సైలింగ్, బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, హ్యాండ్ బాల్, ఫుట్బాల్ రిక్రియేషన్ అంశాల్లో క్రీడా పోటీలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. క్రీడాకారులు, విద్యార్థులు తమ పేర్లను వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకున్నారు. నమోదు చేసుకునేందుకు క్రీడాకారులకు, విద్యార్థులకు ఆయా గ్రామాలలో ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి ఎంపికైన వారిని రాష్ట్రస్థాయికి పంపుతారు. ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు లక్ష రూపాయలు, ద్వితీయ స్థానం పొందిన జట్టుకు 75 వేల రూపాయలు, తృతీయ స్థానము పొందిన జట్టుకు 50 వేల రూపాయలు నగదు అందజేస్తారు. వ్యక్తిగత క్రీడాంశాల్లో ప్రథమ 20 వేలు, ద్వితీయ 15 వేల రూపాయలు, తృతీయ 10 వేల రూపాయలు అందజేస్తారు. ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకున్న వారు మాత్రమే క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు అర్హులు. గ్రామస్థాయిలో పోటీలు నిర్వహించడానికి గ్రామ కమిటీ ద్వారా అథ్లెటిక్స్, ఫుట్బాల్, కబడ్డీ, కోకో, వాలీబాల్, యోగా క్రీడలలో పోటీలు నిర్వహించి గ్రామస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి మండల స్థాయిలో జరిగే క్రీడా పోటీలకు పంపుతారు. గ్రామస్థాయిలో జట్టుకు సరిపోను క్రీడాకారులు లేకపోతే క్లస్టర్ స్థాయిలో తీసుకొని మండల స్థాయికి ఎంపిక చేస్తారు. మండల స్థాయిలో అథ్లెటిక్స్ ఫుట్బాల్ కబడ్డీ కోకో వాలీబాల్ యోగ చెస్ కరాటే క్రీడలలో క్రీడా పోటీలు నిర్వహించేందుకు మండల కమిటీ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి శాసనసభ నియోజకవర్గ స్థాయిలో జరిగే క్రీడా పోటీలకు ఎంపిక చేస్తారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారుల పేర్లను మండల పరిషత్తు అభివృద్ధి అధికారులకు అందజేయాల్సి ఉంటుంది. మున్సిపాలిటీ స్థాయిలో అథ్లెటిక్స్ ఫుట్బాల్ కబడ్డీ కోకో వాలీబాల్ యోగ చెస్ కరాటే క్రీడలలో మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి ప్రతిభ కలిగిన క్రీడాకారులను ఎంపిక చేసి శాసనసభ నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలకు క్రీడాకారులను పంపాల్సి ఉంటుంది. అసెంబ్లీ నియోజకవర్గం స్థాయిలో అథ్లెటిక్స్ ఫుట్బాల్ కబడ్డీ కోకో వాలీబాల్ యోగా క్యారమ్స్ చెస్ కరాటే బ్యాడ్మింటన్ బేస్ బాల్ బాస్కెట్బాల్ బాక్సింగ్ సైక్లింగ్ హ్యాండ్ బాల్ జూడో కిక్ బాక్సింగ్ నెట్ బాల్ స్విమ్మింగ్ రెజ్లింగ్ క్రీడా పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపుతారు. జిల్లాస్థాయిలో అథ్లెటిక్స్ ఫుట్బాల్ కబడ్డీ వాలీబాల్ యోగా క్యారమ్స్ చెస్ కరాటే బ్యాడ్మింటన్ బేస్బాల్ బాస్కెట్బాల్ బాక్సింగ్ సైక్లింగ్ హ్యాండ్ బాల్ జూడో కిక్ బాక్సింగ్ నెట్ బాల్ స్విమ్మింగ్ రెజ్లింగ్ బాల్ బ్యాడ్మింటన్ జిమ్నాస్టిక్ హాకీ పవర్ లిఫ్టింగ్ స్కేటింగ్ సాఫ్ట్బాల్ తైక్వాండో ప్యారా గేమ్స్ క్రీడలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతారు. క్రీడాకారులకు ఇదొక మంచి అవకాశం అయినందున సద్వినియోగం చేసుకొని ప్రతిభను చాటుకోవాలని వివిధ స్థాయిలలో ఎంపికై గ్రామాలకు, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని పలువురు కోరారు. సీఎం కప్ నిర్వహణకు యువజన క్రీడల అభివృద్ధి శాఖ గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఏర్పాట్లుసిద్ధం చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1782 గ్రామాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామాలు, నల్లగొండ జిల్లాలో 869 గ్రామాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామాలు ఉన్నాయి. నేడు ఆయా గ్రామాలలో సీఎం కప్ ప్రారంభం కానుంది.

# అసలు సూత్రధారే బస్వరాజు

మొదటిపేజీ తరువాయి

**నిందితుల నుంచి పోలీసులు భారీగా స్వాధీనం ....**

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నకిలీ డాక్యుమెంట్ల సృష్టికర్తలను ఆదుపులోకి తీసుకొని పోలీసులు కూపీలాగడంతో అసలు బండారం బట్టబయలు అయింది. నిందితుల నుంచి రూ.63.19 లక్షల నగదు, సుమారు రూ.1 కోటి విలువైనవి ఆస్తి పత్రాలు,1 కారు, 2 ల్యాప్ టాప్లు,5 డెస్క్టాప్ కంప్యూటర్లు,17 సెల్ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ పరికరాల్లో ధరణి లాగిన్ వివరాలు, మార్పు చేసిన చలాన్లు, మధ్యవర్తుల జాబితాలు ఉన్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ విలేకరుల ముందు పూర్తి వివరాలను వెల్లడించారు.

**కుంభకోణం ఎలా జరిగింది? ..(పోలీసుల దర్యాప్తు ప్రకారం)...**

యాదగిరిగుట్టలో ఆన్లైన్ సేవా కేంద్రం నడిపే పసునూరి బసవరాజు, జెల్లా పాండు ఈ నెట్వర్క్కు కేంద్రంగా వ్యవహరించారు. మరో కీలక నిందితుడు గణేష్ కుమార్ రైతులను సంప్రదించి,ఎన్ఆర్ఐ ఖాతా ద్వారా చెల్లిస్తాం , పని త్వరగా పూర్తవుతుందని చెప్పి పూర్తి మొత్తాన్ని మీ-సేవ కేంద్రాల ద్వారా నగదుగా వసూలు చేసేవాడు.తర్వాత ఆ చలాన్లను బసవరాజు ధరణి/భూభారతి పోర్టల్లోని "ఎడిట్ అప్లికేషన్ ఫీచర్తో మార్చి ఫీజు మొత్తాన్ని తగ్గించి మొబైల్ ద్వారా రైతులకు తిరిగి పంపే వాడు. ఆ మార్పు చేసిన (నకిలీ) చలాన్లను స్థానిక ఎమ్మార్వో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మధ్యవర్తుల ద్వారా సమర్పించి, ప్రభుత్వానికి తక్కువ మొత్తం చెల్లించి మిగతా సొమ్మును ముఠా పంచుకున్నట్లు గుర్తించారు.

**కమిషన్ల వ్యవస్థనే అక్రమాలకు బీజం....**

పోలీసుల విచారణలో కీలక అంశాలు బయటపడినాయి. మీ-సేవ నిర్వాహకులు, ఆన్లైన్ ఏజెంట్లు, మధ్యవర్తులకు 10 శాతం నుంచి 30 శాతం వరకు కమిషన్ బోగస్ డాక్యుమెంట్ల సృష్టికర్త బస్వరాజు చెల్లిస్తూ ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండి కొట్టారు.ధరణి పత్రాలను బయట కేంద్రాల్లో కాకుండా ప్రధాన నిందితులే తమ వద్దే నమోదు చేయడం ద్వారా పూర్తి నియంత్రణ తమ చేతుల్లో ఉంచుకున్నారు.

**1080 పత్రాల్లో మోసం , 22 కేసులు నమోదు...**

ఈ ముఠా రెండు జిల్లాల్లో 1,080 భూమి రిజిస్ట్రేషన్ పత్రాల్లో అవకతవకలకు పాల్పడింది. మొత్తం 22 కేసులు నమోదు కాగా: జనగామ జిల్లాలో7 కేసులు, యాదాద్రి జిల్లాలో15 కేసులు తాసిల్దార్ల ఫిర్యాదుల మేరకు నమోదు అయ్యాయి. కేసు విచారణ దర్యాప్తు మరింత ముందుకెళ్తే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం లేకపోలేదు.

**పోలీసులు అరెస్టు చేసిన నిందితులువీరే ...**

నకిలీ డాక్యుమెంట్ల కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన 15 మంది అరెస్ట్... అరెస్టు అయిన వారిలో..పసునూరి బసవరాజు (32) యాదాద్రి, జెల్లా పాండు (46) యాదాద్రి,మహేశ్వరం గణేష్ కుమార్ (39) యాదాద్రి, ఈగజులపాటి శ్రీనాథ్ (35) జనగామ,యెనగంధుల వెంకటేష్ జనగామ, కోదురి శ్రావణ్ (35) జనగామ, కొలిపాక సతీష్ కుమార్ (36) కొడకండ్ల, తడూరి రంజిత్ కుమార్ (39) నర్మెట్ట,దుంపల కిషన్ రెడ్డి (29) - ఆత్మకూర్(ఎం) యాదాద్రి జిల్లా, దశరథ మేఘావత్ (28) తురుపల్లి యాదాద్రి జిల్లా, నారా భాను ప్రసాద్ (30) యాదగిరి గుట్ట, గొపగాను శ్రీనాథ్ (32) ఆమంగల్, ఒగ్గు కర్నాకర్ (42) యాదాద్రి, శివకుమార్ (33) ఆమంగల్, అలేటి నాగరాజు (32) యాదాద్రి ఉన్నారు.

**పరారీలో మరో 9 మంది...**

పరారీలో ఉన్న 9 మంది కోసం లుక్ అవుట్ నోటీసులు జారీ జారీ చేయడంతో పాటు నిందితుల కోసం పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తును ముమ్మరం చేస్తున్నారు.వ్యవస్థలోని లొసుగులే ఆయుధంగా మలుచుకొని నిందితులు ఈ అక్రమాలకు పాల్పడ్డారు. ధరణిలో ఎడిట్ ఆప్షన్కు సరైన ఆడిట్ ట్రయిల్ లేకపోవడం మీ-సేవ కేంద్రాలపై కఠిన పర్యవేక్షణ లేకపోవడమే.

**ఏసీబీ ,సైబర్ దర్యాప్తు ముమ్మరం..**

ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఉందా? సర్వర్ లాగ్స్, డిజిటల్ ఫుట్ప్రింట్స్ విశ్లేషణ, బ్యాంకు లావాదేవీల ట్రాకింగ్,మరిన్ని ఆస్తుల గుర్తింపు కోసం ఏసీబీ బృందాలు, సైబర్ సెక్యూరిటీ విభాగాలు వేరువేరుగా ఈ కేసును మరింత వేగవంతంగా పూర్తి చేసినందుకు ప్రత్యేక దర్యాప్తు చేస్తున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది .ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ పండరి చేతన్, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్ రెడ్డి తదితర సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.



# ఆస్తులు... దాస్తే దాగవు

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే పలు జిల్లాల్లో ప్రాథమిక స్క్రూటినీలో వేలాది దరఖాస్తులు అనర్హులుగా తేలినట్లు సమాచారం. ఆస్తులు ఉన్నప్పటికీపేదలుగా చూపించుకుని ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసిన వారు ఏఐ వడపోతలో చిక్కుకుంటున్నారు.ప్రభుత్వం స్పష్టంగా చెబుతున్నది ఒక్కటే పేదల హక్కులను దోచుకునే ప్రయత్నాలు సహించేది లేదు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు అందేలా సాంకేతికతను పూర్తిస్థాయిలో వినియోగిస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు.ఈ ప్రక్రియ పూర్తయ్యాక తుది అర్హుల జాబితా ప్రకటించనుండగా, తప్పుడోవ పట్టించే సమాచారం ఇచ్చిన వ్యక్తులతో పాటు అందుకు సహకరించిన బాధ్యులపై చర్యలు తీసుకు నేందుకు జిల్లా అధికారులు సమాయత్తం అవుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

**ఆధార్ లింక్తో అనర్హుల గుట్టు రట్టు...**

ఇప్పటివరకు భార్య, పిల్లలు, బంధువుల పేర్లపై ఆస్తులు పెట్టి తప్పించుకునే ప్రయత్నాలు సాగేవి. అయితే ఆధార్ ఆధారంగా కుటుంబ యూనిట్ను గుర్తించడం వల్ల ఈ తరహా మోసాలు బట్టబయలవుతున్నాయి. ఒకే ఇంట్లో నివసించే కుటుంబ సభ్యుల ఆస్తులన్నీ ఒకే డేటా చట్రంలోకి రావడంతో ఇల్లు లేని 'పేదలు" అనే ముసుగు తొలగిపోతోంది. వేలాది దరఖాస్తుల తిరస్కర ణప్రాథమిక స్క్రూటినీలోనే రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో దరఖాస్తులు అనర్హులుగా తేలినట్లు సమాచారం. ముఖ్యంగా జిల్లా కేంద్రాలు, పట్టణ పరిధిలో ఈ సంఖ్య అధికంగా ఉందని అధికారులు చెబుతున్నారు. మరికొన్ని చోట్ల స్థానిక రాజకీయ ఒత్తిళ్లను సైతంఏఐతలకిందులుగా మార్చిన పరిస్థితి నెలకొంది.

**తప్పుడు వివరాల నమోదుపై చర్యలు....**

దరఖాస్తుల్లో ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చినట్లయితే దరఖాస్తు తక్షణమే రద్దు, భవిష్యత్ గృహ పథకాల నుంచి అనర్హత అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

**నిజమైన పేదలకే లబ్ధి...**

ఈ ఏఐ ఆధారిత విధానం అమలులోకి రావడంతో నిజంగా ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు న్యాయం జరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. రాజకీయ జోక్యాలు, సిఫారసులు లేకుండా డేటానే నిర్ణయాధారంగా మారడం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి కొత్త దిశను చూపుతోందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఇది ఇలా ఉంటే ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని నల్గొండ జిల్లాలో 19223 ఇండ్లు మంజూరు అయితే అందులో 42, సూర్యాపేట జిల్లాలో 8121 మంజూరి అయితే అందులో 94, యాదాద్రి భువనగిరి జిల్లాలో పదివేల28 ఇండ్లు మంజూరు అయితే అందులో 229 ఇండ్లు పూర్తయినట్లు అధికారులు వెల్లడిస్తున్నాయి. వాస్తవం గా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోకి వచ్చే భువనగిరి నియోజకవర్గం లో 57 ,ఆలేరు నియోజకవర్గం లో 135, మునుగోడు నియోజకవర్గం 22, తుంగతుర్తి నియోజకవర్గంలో పది నకిరేకల్ నియోజకవర్గంలో ఐదు ఇండ్ల చొప్పున పూర్తయినట్లు సమాచారం. జిల్లాలో పదివేల 28 ఇళ్ళు మంజూరు చేస్తే ప్రస్తుతం 18 20 ఇండ్లు నేటికి ప్రారంభానికి నోచుకోలేదు. వాస్తవంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో 37 వేల 336లు మంజూరు అవుతాయి అందులో 28,786 మంజూరైనట్లు ఆశాఖ అధికారులు వెల్లడించిన గణాంకా లను బట్టి తెలుస్తుంది. మిగిలిన ఇల్లు ప్రారంభానికి నోచుకోలేదు. ఏఐ సాంకేతికతతో నిబంధనలకు విరుద్ధంగా వాస్తవ వివరాలను దాచిపెట్టి ఇండ్లు మంజూరి చేసుకొని ఇప్పటికే ప్రభుత్వం నుంచి పొందిన నిధులను తిరిగి రికవరీ చేసే అవకాశాలను సైతం పరిశీలిస్తున్నట్లు సమాచారం.



# విదేశాల్లో ఉన్నత చదువులు, ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం, అంతర్ రాష్ట్ర నిందితుడి అరెస్టు : అడిషనల్ ఎస్పి

## అడిషనల్ ఎస్.పి జి. రమేష్

**చింతపల్లి, జనవరి 16, ప్రభాతవార్త :**

విదేశాల్లో ఉన్నత చదువులు చదివిస్తానని, అక్కడే ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగ యువతను నమ్మించి భారీగా డబ్బులు వసూలు చేసి మోసం చేస్తున్న అంతర్ రాష్ట్ర నిందితుడిని చింతపల్లి పోలీసులు అరెస్టు చేసినట్లు అడిషనల్ ఎస్పీ జి.రమేష్ తెలిపారు. వివరాల్లోకి వెళితే, నల్లగొండ జిల్లా పోలేపల్లి రాంనగర్‌కు చెందిన కోయల కార్ కరుణభాయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆమె కుమారుడిని విదేశాలకు పంపించి ఉన్నత చదువులు చదివించి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకొని మోసం చేశారనే ఆరోపణలపై చింతపల్లి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసును లోతుగా విచారిస్తుండగా, శుక్రవారంఉదయం సుమారు 11 గంటల సమయంలో మాల్ గ్రామం – మర్రిగూడ రోడ్డులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న నిందితుడిని గుర్తించిన చింతపల్లి పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొగానిందితుడిని ముప్పాళ్ల లీలా కృష్ణ గా గుర్తించి ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొనివిచారించగా, ఇతడు నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో పలువురు విద్యార్థుల నుండి భారీ మొత్తంలో డబ్బులు తీసుకొని ఇదే తరహా మోసాలకు పాల్పడినట్లు తేలింది. పట్టుబడిన నిందితుడు గతంలో విదేశాల్లో ఉద్యోగం చేసి అక్కడి పరిచయాలను ఉపయోగించుకొని, భారతదేశానికి వచ్చిన అనంతరం చెడు వ్యసనాలకు అలవాటుపడి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ మోసాలకు పాల్పడ్డాడని విచారణలో వెల్లడైంది. విదేశాలకు వెళ్లాలని ఆసక్తి చూపుతున్న




విద్యార్థులు, వారి తల్లిదండ్రులను నమ్మించి ఇప్పటివరకు మొత్తం 8 మంది నుండి సుమారు రూ.85 లక్షల వరకు తీసుకొని మోసం చేసినట్లు గుర్తించారు. ఈ విధంగా సంపాదించిన డబ్బులతో నిందితుడు కొంత డబ్బును విలాసాలకు , జల్సాలకు ఖర్చు పెట్టినాడు. నిందితుని వివరాల్లోకి వెళితేముప్పాళ్ల లీలా కృష్ణ తండ్రి వెంకట్రావు, వయస్సు 35 సంవత్సరాలు, వృత్తి ప్రైవేట్ ఉద్యోగి, గ్రామం బందారుపల్లి, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ అని పోలీసులు తెలిపారు. విచారణలో అతని వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్‌ను , వివిధ బ్యాంకుల డెబిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిపై ఇప్పటికే మాదుగులపల్లి పోలీస్ స్టేషన్ మరియు వరంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చీటింగ్ కేసులు నమోదై ఉన్నట్లు తెలిపారు. ఈ కేసులో నేరస్థుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించి ప్రతిభ కనబర్చిన నాంపల్లి సీఐ డి.రాజు, చింతపల్లి ఎస్ఐ ఎం.రామ్మూర్తి, చింతపల్లి పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించారు.

ఈసందర్భంగా అడిషనల్ ఎస్పి మాట్లాడుతూ యువతను లక్ష్యంగా చేసుకొని ఉద్యోగాలు ఇప్పిస్తామని, ప్రభుత్వ/ప్రైవేట్ ఉద్యోగాల్లో నియామకాలు చేయిస్తామని మోసగాళ్లు నమ్మిస్తున్నారని తెలిపారు. ఉద్యోగాల పేరుతో ముందస్తుగా డబ్బులు అడగడం, నకిలీ నియామక పత్రాలు చూపించడం, వాట్సాప్ లేదా ఫోన్ కాల్స్ ద్వారా తప్పుడు హామీలు ఇవ్వడం వంటి పద్ధతులతో అమాయకులను మోసం చేస్తున్నారని హెచ్చరించారు.

ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలకు సంబంధించిన సమాచారం అధికారిక నోటిఫికేషన్లు, గుర్తింపు పొందిన సంస్థలు, ప్రభుత్వ వెబ్‌సైట్ల ద్వారానే పొందాలని సూచించారు. ఉద్యోగం పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే అప్రమత్తమై సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఇలాంటి మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకొని చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామని హెచ్చరిస్తూ, జిల్లా ప్రజలు ముఖ్యంగా యువత జాగ్రత్తగా ఉండి మోసాలకు గురికాకుండా పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నేరాలు-దారుణాలు

## రాజాపేట తండాలో కత్తులతో దాడి

**మర్రిగూడ జనవరి 16 ప్రభాతవా**



నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం రాజాపేట తండా గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. రాజాపేట తండా గ్రామానికి చెందిన పందుల పాండు మరియు అతని కుమారులు శ్రీకాంత్, సతీష్ పాత కక్షలను మనసులో పెట్టుకొని అదే గ్రామానికి చెందిన మారగొని ప్రవీణ్ కత్తులతో దాడి చేశారు. ఈ దాడిని అడ్డుకునేందుకు ప్రవీణ్ స్నేహితులు మారగొని మహేష్, వల్లపు భాను చరణ్, బండి శంకర్ ప్రయత్నించగా, దాడి చేసిన వారు వారిపైనా కత్తులతో దాడి చేశారు. అనంతరం పందుల సతీష్ మరికొంత మంది స్నేహితులను పిలిపించి, ప్రవీణ్‌తో పాటు అతని స్నేహితులపై మళ్లీ దాడి చేయించినట్లు సమాచారం. ఈ ఘటనలో పందుల శ్రీకాంత్కు కూడా గాయాలయ్యాయి. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, ఇరు వర్గాలపై చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దర్యాప్తు కొనసాగుతోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## కరెంట్ షాక్ తో గేదె మృతి

**పెద్దవూర జనవరి 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని జయరామ్ తండా కు చెందిన రామావత్ సుక్య గేదె మేత మేస్తుండగా కరెంట్ షాక్ తో మృతి చెందింది. దీంతో బాధితుడు ఆర్థికంగా నష్టపోయానని వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ఇంట్లో కలుపు మందు తాగి వృద్ధుడు మృతి

**జాజిరెడ్డిగూడెం, జనవరి 16 (ప్రభాత వార్త):**



సూర్యాపేట జిల్లా అర్వపల్లి పరిధిలోని వీర్యా నాయక్ తండా (సూర్య నాయక్ తండా హాబిటేషన్)కు చెందిన బానోత్ లచ్చిరాం (78), తండ్రి భీమా, వ్యవసాయం వృత్తిగా జీవిస్తున్నాడు. ఈనెల 15న ఇంట్లో కుటుంబ సభ్యులతో వాగ్వాదం జరిగిన అనంతరం ఇంట్లో ఉన్న కలుపు మందును తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతడిని సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 7 గంటల 14 నిమిషాలకు మృతి చెందినాడు. మృతుని చిన్న కుమారుడు బానోత్ నాగేంద్ర బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్ఐ సైదులు తెలిపారు.

## గ్యాస్ రీఫిల్లింగ్ నేరం.

**చండూరు, జనవరి 16, ప్రభాతవార్త:**

డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లను లూజ్ చేసి చిన్న చిన్న సిలిండర్ల లను నింపడం అత్యంత ప్రమాదకరం, నేరం అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ తెలిపారు. శుక్రవారం ఆయన చండూరులో గ్యాస్ సిలిండర్ లను తరలిస్తున్న వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తగిన రశీదులు లేకుండా సిలిండర్లను సరఫరా చేయడం అక్రమమని స్పష్టం చేశారు. గ్యాస్ అక్రమాలకు పాల్పడితే కేసుల నమోదుకు వెనుకాడేది లేదని హెచ్చరించారు. వినియోగదారులు తను తీసుకున్న గ్యాస్ సిలిండర్ కు సంబంధించిన రశీదు అడిగి తీసుకోవాలని సూచించారు

## చొప్పరి వారి గూడెంలో క్రికెట్ పోటీలు

**చండూరు, జనవరి16, ప్రభాతవార్త:**



చండూరు మండలంలో గల చొప్పరి వారి గూడెంలో క్రికెట్ పోటీలను గ్రామ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు షీల్డ్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో చొప్పరివారి గూడెం గ్రామ యువకులు పాల్గొన్నారు.

## చండూరు మున్సిపాలిటీ లో ఎన్నికల సందడి. మూడో వార్డులో ఇంటికి కేజీ చికెన్..

**. చండూరు, జనవరి 16ప్రభాత వార్త:**

చండూర్ మున్సిపాలిటీలో ఎన్నికల సందడి మొదలైంది పోటీ చేయాలనుకుని అభ్యర్థులు ఓటర్లను మచ్చిగా చేసుకునే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు.. ఎన్నికల సందడిలో భాగంగా మూడో వార్డులో ఓ జర్నలిస్టు స్నేహితులు సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటికి కేజీ చికెన్ పంపిణీ చేశారు. సుమారు 200 ఇండ్లకు పైగా పంపిణీ చేశారు. తమ ఇండ్లకు చికెన్ చేరడంతో ఓటర్లు అప్పుడే ఎన్నికల వేడి మొదలైందని సంతోషం వ్యక్తం చేస్తూ చికెన్ తీసుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం...

**చింతపల్లి, జనవరి 16 ప్రభాత వార్త :**

హైదరాబాద్ – నాగార్జున సాగర్ ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపు తప్పి చెట్టును డీ కొని ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ప్రమాద ఘటన చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకున్నది. ఎస్ ఐ ముత్యాల రామూర్తి తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా లింగ సముద్రం మండలం చిన్న పావని గ్రామానికి చెందిన దామ వీర ప్రత్యూష్ కుమార్ (34)అనే వ్యక్తి హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా విధులు నిర్వహించే వాడు. తన కారులో తెల్లవారుజామున హైదరాబాద్ నుంచి తన స్వగ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో చింతపల్లి గ్రామ శివారులో రైస్ మిల్లు వద్ద కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. ప్రమాదంలో వీర ప్రత్యూష్ కుమార్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ మార్చురీకి తరలించి, మృతుని తండ్రి చిన్నబ్బాయి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## చండూరు మున్సిపాలిటీలో వార్డుల వారిగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు.

**చండూరు, జనవరి 16,ప్రభాత వార్త:**

చండూరు మున్సిపాలిటీలో 2026 జనాభా ప్రాతిపదికన చండూరులో ఒక్క వార్డుకు రెండు పోలింగ్ కేంద్రాల చొప్పున 10 వార్డులకు 20 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం తెలిపారు.

## నిజాన్ని నిర్భయంగా వెలుగులోకి తెచ్చేది వార్త..



**చింతపల్లి, జనవరి 16, ప్రభాతవార్త :**

అక్షరమే ఆయుధంగా మలిచి నిజాన్ని నిర్భయంగా వెలుగులోకి తెచ్చేది వార్త జాతీయ దిన పత్రిక అని చింతపల్లి సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వార్త 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, ఉపసర్పంచ్ రెహానా సిద్దిక్ బాబా ల చే ఆయన ఆవిష్కరణ చేశారు. ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న ఏకైక పత్రిక వార్త అన్నారు. అక్షరమే ఆయుధంగా మలిచి నిజాన్ని నిర్భయంగా వెలుగులోకి తెస్తూ ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో వార్త దినపత్రిక ప్రజల గొంతుక వినిపిస్తోందని, వార్త పత్రిక విలువలతో కూడిన వార్తలతో సమాజానికి దిశా నిర్దేశం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ ఛైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గోవిందు రవి, ఎల్లంకిరాదాకృష్ణ, కాసారపులక్ష్మణ్, పాల్గొన్నారు.

## తిరుగండ్లపల్లిలో చోరీ..

**మర్రిగూడ జనవరి 16 ప్రభాతవా**

తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన దేరంగుల శ్రీను (యాదయ్య కుమారుడు) ఇంట్లో దొంగతనం జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం శ్రీను తన భార్య, పిల్లలతో కలిసి తన అత్తగారి ఇంటికి వెళ్లాడు. ఈ క్రమంలో రాత్రి సమయంలో ఇంట్లో ఎవరూ లేని అవకాశాన్ని ఆసరాగా చేసుకున్న గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించారు. ఇంట్లో ఉన్న రూ.50,000 నగదుతో పాటు 5 గ్రాముల బంగారాన్ని దొంగిలించి పరారయ్యారు. ఈ విషయమై బాధితుడు శ్రీను పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దొంగతనానికి పాల్పడిన నిందితులను గుర్తించేందుకు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## బహుమతుల ప్రధానం

నడిగూడెం, జనవరి 16, ప్రభాతవార్త



:సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండలంలోని సిరిపురం, ఈకే పేట తండా గ్రామపంచాయతీల లో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు రంగురంగుల ముగ్గులను వేసి తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. గెలుపొందిన వారికి సర్పంచులు వెంపటి రామారావు, ధారావత్ వరలక్ష్మి వెంకటరమణ, సిరిపురం బ్యాంకు మేనేజర్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు బహుమతులను ప్రధానం చేశారు. నగదు బహుమతులను అందజేశారు. దాతలు ముందుకు వచ్చి నగదు బహుమతులను ప్రకటించడంతో గెలుపొందిన వారికి అందజేసి మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి శ్రీనివాసరావు, కాసాని వెంకటేశ్వర్లు, చిలకల ప్రదీప్, రాంపల్లి రామారావు, సిరిపురం ఉపసర్పంచ్ కొత్తపల్లి రమేష్, ఈకే పేట తండా ఉపసర్పంచ్ బానోతు ప్రమీల, వార్డు సభ్యులు అమ్రు, మదార్, లావుడియా, కౌసల్య, శివ, విజేతలు నవ్య, గురు లక్ష్మి, విద్యావతి, సౌమ్య, అఖిల, భార్గవి, హన్వి, రేష్మ, సోనియా, రమా భార్గవి, రమ్యశ్రీ, సువర్ణ, శైలజ, ఉమ, సక్కు, విజయ తదితరులు పాల్గొన్నారు. ఈకే పేట తండాలో ముగ్గుల పోటీకి సహకరించిన ధరావత్ వసరామ్, దారావత్ రవి లను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## లక్కవరంలో ముగ్గుల పోటీలు

అనంతగిరి జనవరి 16 ప్రభాత వార్త:



లక్కవరం గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా సాగాయి. శాంతినగర్ మాజీ సర్పంచ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా మొత్తం 70 మంది తమ ప్రతిభను ప్రదర్శించారు.తెలుగు సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేసిన రంగవల్లుల ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.సామాజిక అంశాలతో కూడిన ముగ్గులు ఎక్కువగా ఉండటంతో విజేతల ఎంపిక కమిటీకి కష్టతరంగా మారిందని నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో ప్రధమ బహుమతి 5వేలు,ద్వితీయ బహుమతి 4వేలు,తృతీయ బహుమతి 3వేలు సాధించారు.విజేతలకు బహుమతులు అందజేశారు. సంక్రాంతి తెలుగు ప్రజలకు అత్యంత ప్రాముఖ్యమైన పండుగ అని పేర్కొన్నారు. ధనుర్మాసంలో ప్రజలు ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకుంటారని,మహిళలు పిండి వంటలు చేస్తూ,పురుషులు మరియు పిల్లలు పతంగులు ఎగురవేస్తూ సంబరాలు చేసుకుంటారని తెలిపారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంతో పాటు మహిళల్లో పోటీ తత్వాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు చెప్పారు. గ్రామస్థాయి కబడ్డీ పోటీల్లో కర్నాటి బ్రదర్స్ బహుమతి దాతలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కర్నాటి లచ్చిరెడ్డి,నాయకులు ఉప్పునూర్ వెంకట్ రెడ్డి, గాయం నరేందర్ రెడ్డి ప్రియాలక్ష్మి,కర్నాటి రాజ్ మోహన్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి,టీ.రామరావు,సాలబాబు,కొండలు,సతీష్ బాబు,మంద గణేష్,ఉపేందర్, కృష్ణవేణి,స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి..

కోదాడ, జనవరి 16, ప్రభాతవార్త:

అరైవ్ ఎలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమం లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఉద్యోగులకు, గ్రామస్తులకు రోడ్డు భద్రత నియమ నిబంధనలపై కోదాడ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. మాట్లాడుతూ అజాగ్రత్త వల్లనే అధిక ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు పాటించి ప్రమాదాల నుండి రక్షణ పొందాలని సూచించారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సీట్ బెల్ట్ ధరించాలని కోరారు. వీటి వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రస్తుత సమాజంలో అధికంగా యువత రోడ్డు ప్రమాదాల బారినపడి అర్ధాంతరంగా మరణిస్తున్నారని, కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, తల్లిదండ్రులకు శోకం మిగులుతుందని గుర్తు చేశారు. పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ బాధ్యతగా ఉండాలని, రోడ్డుపై ఒక క్రమ పద్ధతిలో వాహనాలను నడపాలని ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదని కోరారు.

## గోల్డ్ మెడల్ సాధించిన మండల వాసి

నడిగూడెం, జనవరి 16, ప్రభాతవార్త :



మండలంలోని బృందావనపురం గ్రామానికి చెందిన కాసాని సాయి తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రో కబడ్డీ జట్టులో పాల్గొని జాతీయస్థాయిలో రాణించి గోల్డ్ మెడల్ సాధించాడు. అదేవిధంగా ఐసిఎఫ్ జవాన్ ఉద్యోగం సాధించిన సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య( డివైఎఫ్ఐ ) ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో సన్మానించారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ మాట్లాడుతూ కాసాని సాయి తండ్రి కాసాని అంజయ్య గీత వృత్తి నమ్ముకుని జీవిస్తూ కష్టపడి చదివించారు. దీంతో సాయి క్రీడల్లో చదువులలో రాణించి చిన్న వయసులోనే గ్రామానికి తన కుటుంబానికి మంచి పేరు తీసుకురావడం జరిగిందని అన్నారు. విద్యార్థులు యువకులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. నేటి యువత క్రీడలలో చదువులో రాణించి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి నలుగురికి ఆదర్శంగా ఉండాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు జమ్మి ఎల్లయ్య, రైతు సంఘం మండల నాయకులు బొడ్డు వెంకటనారాయణ, డివైఎఫ్ఐ నాయకులు కాసాని చంద్రావు, నోసిన అంజి, బొడ్డు సత్యనారాయణ, కాసాని రాంబాబు, కొండూరు వేలాద్రి, బొడ్డు మహేష్,శంకర్, నరేందర్, చానాగాని కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సోదర భావంతో మెలగాలని ప్రతిజ్ఞ



నడిగూడెం, జనవరి 16, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెంలో శుక్రవారం జై భారత్ ఆధ్వర్యంలో ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖదిజ్ఞాసి నోసిన కోటయ్య నేతృత్వంలో జై హో కార్యక్రమాన్ని నిర్వహించారు. హిందూ, ముస్లిం సోదరభావంతో వెలగాలని ప్రతిజ్ఞ చేశారు. డిసెంబర్ 19 నుంచి జనవరి 30 వరకు హిందూ ముస్లిం సమైక్యత దినాలు పాటిస్తున్నట్లు తెలిపారు. హిందూ ముస్లిం ఏక్ హో, సబ్ హిందుస్తానీ ఏక్ హో అంటూ నినాదాలు చేస్తూ ప్రతిజ్ఞ చేశారు. సమైక్యత దినాలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జానీ బాబు, భాషా, మదర్ బాయ్, వెంకటరత్నం, నాగుల్ మీరా, షేక్ గౌస్, నూక పంగు గురవయ్య, కాసిం, సుభాని, జాకీర్, నవీన్ కుమార్, మెయిన్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్లాస్కాన్ పేట తండాలో దుప్పట్లు పంపిణీ



నడిగూడెం, జనవరి 16, ప్రభాతవార్త :

శ్రీకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏక్లాష్ఖాన్‌పేట తండాలో వృద్ధులు, ఒంటరి మహిళలు, వికలాంగులకు వితంతులకు శుక్రవారం దుప్పట్ల పంపిణీ చేశారు. చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని నిరుపేద కుటుంబాలకు అవసరమైన సహాయం అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ధరావత్ వరలక్ష్మి వెంకట రమణ హాజరై మాట్లాడుతూ, సేవా భావంతో మానవతా దృక్పథంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్రీకృష్ణ ఫౌండేషన్ సభ్యుడు బానోతు రామకృష్ణ ను ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. పేదల సంక్షేమానికి ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. దుప్పట్లు స్వీకరించిన వారు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.




## ఘనంగా సంక్రాంతి వేడుకలు

నడిగూడెం, జనవరి 16, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో సంక్రాంతి, కనుమ పర్వదిన వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తలంటు స్నానాలను ఆచరించి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్త దుస్తులు ధరించారు. పిండి వంటలు చేసుకుని ఆరగించారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆలయాల్లో పూజలు చేపట్టిన అర్చకులు సంక్రాంతి పర్వదిన ప్రాధాన్యతను ఉత్తరాయణం ప్రారంభ విషయం తెలియజేశారు. కనుమ పండుగ వేడుకలను కూడా జరుపుకున్నారు. జంతువులను పూజించారు. వివిధ రకాల జంతువులతో రైతులు వ్యవసాయ పనులు చేయించుకుంటున్నందున ప్రాధాన్యతను గుర్తించి జంతువులను పూజించి కనుమ పండుగ ప్రాముఖ్యతను గుర్తు చేసుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో సంక్రాంతి శోభ ఉట్టి పడింది. పలువురు ప్రజాప్రతినిధులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం

నడిగూడెం, జనవరి 16, ప్రభాతవార్త :



స్థానిక శ్రీ కోదండరామ స్వామి దేవస్థానానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి దాతలు ముందుకు వచ్చి విరాళం అందజేశారు. మండలంలోని చాకిరాల గ్రామానికి చెందిన చిత్తలూరి విశ్వేశ్వరరావు, శ్రీదేవి దంపతులు రూ. 10,116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలను అభినందించారు. సన్మానించారు. కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భవిరిశెట్టి వెంకటరత్నం, వందనపు సూర్యప్రకాశరావు, కొండా వెంకన్న, వందనపు దయాకర్, చెన్నూరు వెంకటేశ్వర్లు, దివ్వెల శ్రీనివాసరావు, మహేష్, భువనగిరి ఉపేందర్, లోకేశ్వరరావు, వందనపు మోహన్ రావు, గజ్జి అప్పారావు, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మకర తోరణం బహుకరణ

నడిగూడెం, జనవరి 16, ప్రభాతవార్త :



మండలంలోని బృందావనపురం గ్రామంలోని దాసాంజనేయ స్వామి దేవాలయానికి దాతలు ముందుకు వచ్చి మకర తోరణం బహుకరించారు. మునగాల మండలం మాధవరం గ్రామానికి చెందిన భీమవరపు రామకృష్ణ, రుక్మిణి దంపతులు పంచలోహ మకర తోరణాన్ని బహుకరించి భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. దాతలను గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

## ట్యాంకర్ బహుకరణ

నడిగూడెం, జనవరి 16, ప్రభాతవార్త :



దాతలు ముందుకొచ్చి మండలంలోని సిరిపురం గ్రామపంచాయతీకి ట్యాంకర్ ను బహూకరించారు. గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు వాసికర్ల సత్యనారాయణ, వెంకటమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు శేషుకుమార్ కమల్ ప్రసాద్ ముని మనవడు సత్య శ్రీ జస్విక్ కొత్త ట్యాంకర్ ను సర్పంచ్ వెంపటి రామారావుకు అందజేశారు. గ్రామంలోని ప్రజలకు ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయడంతో పాటు నర్సరీలో మొక్కలు పెంచేందుకు, స్మశాన వాటికకు నీటిని సరఫరా చేసేందుకు ఈ ట్యాంకరు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా అడివెములలో ఘనంగా రంగోలి పోటీలు

**జాజిరెడ్డిగూడెం, జనవరి 16 (ప్రభాత వార్త):**

శుభకరమైన సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా అడివెముల గ్రామంలో ఘనంగా రంగోలి పోటీలు నిర్వహించారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు మహిళల సృజనాత్మకతను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డా. రేఖ బోయలపల్లి, డైరెక్టర్ మద్ది పద్మ కలిసి మొత్తం 50 బహుమతులను అందజేశారు. గ్రైండర్లు, ఎలక్ట్రిక్ రైస్ కుకర్లు, ప్రెషర్ కుకర్లు, ఇతర కిచెన్ ఉపకరణాలు, హాట్ బాక్స్‌లు బహుమతులుగా



అందించగా, 2019 నుంచి గ్రామీణ స్థాయిలో సంప్రదాయాల పరిరక్షణ, మహిళా సాధికారత, సామాజిక ఐక్యత లక్ష్యంగా రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తూ వస్తోందని నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా సంక్రాంతి క్రికెట్, ముగ్గుల పోటీలు

**నిడమనూర (ప్రభాత వార్త):**

మండలంలోని ఊటుకూరు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గురు శుక్రవారం లో జరిగిన పోటీలలో జరిగిన విజేతలకు క్రికెట్ పోటీలలో ఫస్ట్ బహుమతి యూత్ అధ్యక్షులు నర్సింగ్ సురేష్ బహుమతి ప్రధాన అందజేశారు. క్రికెట్లో సెకండ్ బహుమతి నర్సింగ్ నరేష్, క్రికెట్లో బత్తిని కోటయ్య గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారులు బహుమతిగా ఒట్టే గంగరాజు ఇచ్చారు. ముగ్గుల పోటీల్లో ప్రధమ బహుమతి చిట్టి మల్ల అఖిల పొందారు. ద్వితీయ బహుమతి నర్సింగ్ లహరి తృతీయ బహుమతి బొల్లెపల్లి లావణ్య నాలుగో బహుమతి ఖమ్మం పాటి లహరి గెలుపొందిన వారికి క్రికెట్ పోటీల్లో, ముగ్గుల పోటీలలో మాజీ సహకార సంఘం డైరెక్టర్ కేశబోయిన జానయ్య గౌడ్ క్రికెట్ పోటీల్లో బహుమతి పొందిన వారికి అందజేశారు. ముగ్గుల పోటీలలో ఊటుకూరు సర్పంచ్ కురుమేటి వసుమతి నరసింహ



అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బత్తిని రాధ నరేందర్ మాజీ మార్కెట్ డైరెక్టర్ నర్సింగ్ లచ్చయ్య గౌడ్, నర్సింగ్ రవి, నర్సింగ్ నరసింహ, బొల్లెపల్లి రామయ్య, బత్తిని నరసింహ, నర్సింగ్ నారాయణ, క్రికెట్ అభిమానులు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన గుర్రంపోడు సర్పంచ్

**గుర్రంపోడు, జనవరి 16,ప్రభాతవార్త**

: వార్త దినపత్రిక రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్ ను గుర్రంపోడు సర్పంచ్ యాల యాదయ్య యాదవ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రజా ప్రతినిధుల, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంలో వార్త దినపత్రిక కీలక పాత్ర పోషిస్తుందన్నారు. పాఠకులు అభిమానుల సహకారంతో దినపత్రిక మరింత ముందుకు దూసుకు వెళ్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తగుళ్ల యాదయ్య యాదవ్, వద్దిరెడ్డి లక్ష్మారెడ్డి, జాల



సందీప్,జాల నరసింహ, కూరాకుల శేఖర్, మోపూరి నర్సిరెడ్డి, గోవర్ధన్ చారి, రిపోర్టర్ సయ్యద్ మియా పాల్గొన్నారు.

## జితేందర్ ను సన్మానించిన పిట్టలగూడెం సర్పంచ్

**గుర్రంపోడు, జనవరి 16 ప్రభాతవార్త**



:గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం గ్రామానికి చెందిన నిమ్మల జితేందర్ తెలంగాణ గురుకుల ప్రిన్సిపాల్ సంఘానికి తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ (గిబి లీళిని.ళీ)కి రాష్ట్ర అధ్యక్షునిగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా నిమ్మల జితేందర్ ను శుక్రవారం గుర్రంపోడు మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మరెడ్డి యాదగిరిరెడ్డి పిట్టలగూడెం గ్రామ ఉపసర్పంచ్ మారపాక అంబేద్కర్ , గ్రామ శాఖ అధ్యక్షుడు మరెడ్డి లక్ష్మారెడ్డి ,పులకరం యాదయ్య , శ్రీనాథ్ రెడ్డి,బొల్లం సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా వార్త నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**నిడమనూరు ప్రభాతవార్త జనవరి16**



మండల కేంద్రంలోని మండల పరిషత్, మరియు తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం మండల తాసిల్దార్ జంగాల కృష్ణయ్య మరియు బార్ అసోసియేషన్ కార్యదర్శి (ఎ జి పి ) సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ ఉన్నం చిన్న వీరయ్య సంక్రాంతి పండుగ సందర్భంగా వార్త జాతీయ దినపత్రిక2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ కృష్ణయ్యమాట్లాడుతూ ప్రజా సమస్యలను, అవినీతి అక్రమాలను, బయట పెట్టడంలో ముందుంటుందని వార్తా జాతీయ దినపత్రిక నిజాయితీగా పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నారమ్మ గూడెం సర్పంచ్, బైరెడ్డివల్లబ్ రెడ్డి, ఊట్కూర్ సర్పంచ్ కురుమేటివసుమతి నరసింహ మాజీ ఎంపిటిసి కేశవ బోయిన, జానయ్య గౌడ్, మాజీ సహకార సంఘం డైరెక్టర్ గడ్డం గోవిందరెడ్డి, మాజీ సర్పంచ్ దుబ్బాకుల రామ్ రెడ్డి,ఉప సర్పంచ్ బొమ్ము హరిబాబు, కట్టా నరసింహారావు, సీనియర్ నాయకులు బొజ్జ పుల్లయ్య, రిటైర్డ్ హెడ్మాస్టర్ అంకయ్య, షాహిద్ యాదగిరి రెడ్డి,మారయ్య గౌడ్, చారి తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ వార్త

## రేవంత్ రెడ్డి ప్రజాపాలన తో గ్రామాలు సుభిక్షం

**తుంగతుర్తి. జనవరి 16. 16(ప్రభాతవార్త**



రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజాపాలన, సంక్షేమ పథకాల ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలోని వివిధ పార్టీల కార్యకర్తలు గ్రామ సర్పంచ్ దాసరి ఎల్లమ్మ శ్రీను ఆధ్వర్యంలో రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామస్థాయి అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం సహకారంతో తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు మందుల సామెల్ పెద్దపీట వేయటంతో పాటుప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తున్నారని అన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని కొత్తగా చేరిన నాయకులు స్పష్టం చేశారు. పదవ వార్డు సభ్యుడు సుశీల వెంకన్న లతోపాటు బత్తుల వెంకన్న రామచంద్రు అవిలయ్య రమేష్ కొండయ్య లతోపాటు మరో 50 మంది కార్యకర్తలు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేట్ నేని శ్రీనివాసరావు తూర్పుగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలే జీవిత భద్రతకు మూలం

**జాజిరెడ్డిగూడెం, జనవరి 16 (ప్రభాత వార్త):**



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సైదులు, డాక్టర్, ఎంపీవో, సిహెచ్ఓ, హెచ్ఎం శ్రీదేవి, ఏఎంపీఐలు సతీష్, మమత, వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా అడివెములలో ఘనంగా రంగోలి పోటీలు

జాజిరెడ్డిగూడెం, జనవరి 16 (ప్రభాత వార్త):

శుభకరమైన సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా అడివెముల గ్రామంలో ఘనంగా రంగోలి పోటీలు నిర్వహించారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు మహిళల సృజనాత్మకతను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డా. రేఖ బోయలపల్లి, డైరెక్టర్ మద్ది పద్మ కలిసి మొత్తం 50 బహుమతులను అందజేశారు. గ్రైండర్లు, ఎలక్ట్రిక్ రైస్ కుకర్లు, ప్రెషర్ కుకర్లు, ఇతర కిచెన్ ఉపకరణాలు, హాట్ బాక్స్‌లు బహుమతులుగా అందించగా, 2019 నుంచి గ్రామీణ స్థాయిలో సంప్రదాయాల పరిరక్షణ, మహిళా సాధికారత, సామాజిక ఐక్యత లక్ష్యంగా రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తూ వస్తోందని నిర్వాహకులు తెలిపారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు



**కొండమల్లేపల్లి, జనవరి 16, ప్రభాతవార్త :**
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కొండమల్లెపల్లి మండలం చెన్నారం గ్రామంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు, చెన్నారం సర్పంచ్ రమావత్ తులసిరామ్ పాల్గొని గెలుపొందిన విజేత లకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో నిత్యం ఆనంద కాంతులు విరిసిల్లాలని, ప్రతి ఒక్కరూ సంతోషంగా ఈ పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా సుఖశాంతులు, సౌభ్రాతృత్వం, సౌభాగ్యం వెల్లివిరియాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు,పెద్దఎత్తున మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ నూతన కార్యవర్గ ఎన్ని క

**కొండమల్లేపల్లి, జనవరి 16, ప్రభాతవార్త :**
స్థానిక సాగర్ రోడ్డులో గల వాసవి మాత ఆలయంలో శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ట్ల్రి ప్రతినిధులు నీలా లక్ష్మయ్య, బందారు రాము, మిరియాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ వాసవి క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వాసవి క్లబ్ అధ్యక్షుడిగా నీలాంటి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా మారం వెంకటేశ్వర్లు, కోశాధికారిగా మిరియాల నగేష్ లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు సముద్రాల దనయ్య, కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్ లతోపాటు ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ, మహిళా యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**చండూరు రూరల్, జనవరి 16,ప్రభాత వార్త:**



చండూరు మండలంలో గల గుండ్లపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గుండ్రపల్లి మాజీ ఉపసర్పంచ్ కాసాల జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో గుండ్రపల్లి ఎంపీటీసీ పరిధిలో వాలీబాల్ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా శుక్రవారం జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని, తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో పలు జట్లు తలపడగా మొదటి బహుమతి గెలుపొందిన విజేత కురుపాటి రాజకుమార్ టీంకు జనార్దన్ రెడ్డి పదివేల రూపాయలు అందజేశారు. రెండవ బహుమతి గెలుపొందిన విజేత దామెర అనిల్ టీంకు పెండ్యాల గీత ఐదు వేల రూపాయలు అందజేశారు. ఈ వాలీబాల్ పోటీలలో పాల్గొన్న గ్రామ యువతకు ఆయన ధన్యవాదాలు తెలిపారు

## చండూరు మున్సిపాలిటీలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**చండూరు, జనవరి 16, ప్రభాతవార్త :**
చండూరు మున్సిపాలిటీలో శుక్రవారం బిజెపి జిల్లా నాయకులు దోటి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొన్నారు.దోటి కిరణ్ యాదవ్ తన సొంత రూపాయలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.అనంతరం గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతి విజేత కల్లెట్ల సుశ్మిత కు రూ.10,116 రూపాయలు, రెండవ బహుమతి విజేత వడ్డేపల్లి అనూష కు రూ.5,116 రూపాయలు మూడో బహుమతి విజేత దోటి శోభకు రూ.3,116 బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీల ద్వారా శారీరిక మానసిక ఉల్లాసపందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తేలుకుంట్ల రాజకుమారి,తాడిశెట్టి రజిత, సముద్రాల ఉమా, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత, అడ్వకేట్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి కబడ్డీ పోటీల్లో గట్టుప్పల్ టీమ్‌కు ప్రథమ బహుమతి

**మర్రిగూడ /గట్టుప్పల్ జనవరి 16 ప్రభాతవా**



మ్తండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో గట్టుప్పల టీమ్ ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ఉత్సాహభరితంగా సాగిన ఈ పోటీల్లో పలువురు జట్లు పాల్గొనగా, గట్టుపల టీమ్ అద్భుత ప్రతిభను ప్రదర్శించి విజయం సాధించింది. ఈ సందర్భంగా విజేతలైన గట్టుపల టీమ్ లీడర్ గంటరమేష్ ని లి౹ది అంతర్జాతీయ అవార్డు గ్రహీత కర్నాటి రాము చిరు సత్కారంతో అభినందించారు. యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కర్నాటి రాము మాట్లాడుతూ యువత శారీరక దృఢత్వంతో పాటు మానసిక బలాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. యువత ఒకరిని చూసి ఒకరు ఆదర్శంగా తీసుకుని మంచి మార్గంలో నడవడానికి క్రీడలు దోహదపడతాయని తెలిపారు. మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో గట్టుప్పల యువత గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. యువతను చెడు మార్గాల నుంచి దూరంగా ఉంచి, వారికి నచ్చిన క్రీడల్లో సరైన శిక్షణ అందిస్తూ ప్రోత్సహించే గంటా రమేష్ వంటి కోచ్‌లు, టీమ్ లీడర్లు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించిందని పలువురు అభిప్రాయ పడ్డారు

## సంక్రాంతి సంబరాల్లో వాలీబాల్ టోర్నమెంట్

**మర్రిగూడ/గట్టుప్పల్ జనవరి 16 ప్రభాతవా**



స్తంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా తేరటుపల్లి గ్రామం ఆధ్వ ర్యం లో నిర్వహించిన మునుగోడు నియోజకవర్గం స్థాయి వాలీబాల్ టోర్నమెం ట్ విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచి చండూర్ టీం విజేతగా నిలిచింది. విజేతలైన చండూర్ టీంకు మొదటి బహుమతిగా రూ.20,000/ నగదును తేరటుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వీరమళ్ళ శ్రీశైలం గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడల్లో పాల్గొని శారీరక, మానసిక వికాసం సాధించాలని, ఇలాంటి క్రీడా పోటీలు ఐక్యతను, స్నేహాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజేతలను అభినందించారు.

## అంతంపేట జట్టు విజేత - శివన్నగూడ జట్టు రన్నరప్



**మర్రిగూడ /గట్టుప్పల్ జనవరి 16 ప్రభాతవార్త**
గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన అంతంపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నేటితో ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో మునుగోడు నియోజకవర్గ పరిధిలోని మొత్తం 30 జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ఈరోజు జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అంతంపేట జట్టు మరియు శివన్నగూడ జట్టులు హోరాహోరీగా పోటీపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీలో అంతంపేట జట్టు విజయం సాధించి విజేతగా నిలవగా, శివన్నగూడ జట్టు రన్నరప్గా నిలిచింది. విజేతగా నిలిచిన అంతంపేట జట్టుకు రూ.20,116/ నగదు బహుమతి, రన్నరప్‌గా నిలిచిన శివన్నగూడ జట్టుకు రూ.10,116/ నగదు బహుమతులను లీగ్ స్పాన్సర్, తేరేటిపల్లి మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ గ్రౌండ్ స్పాన్సర్ పూసపాటి శంకరప్ప, ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నామని జగన్నాథం, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు మాధగోని వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే టోర్నమెంట్ నిర్వాహకులు , మాధగోని దామోదర్ (చింటూ), క్రికెట్ జట్టు సభ్యులు, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ఈ క్రికెట్ టోర్నమెంట్ గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# మునుగోడు వార్త

## హెల్మెట్ ధరించడం ప్రతి వాహనదారుడి బాధ్యత



**మర్రిగూడ జనవరి 16 ప్రభాతవా**
మ్తర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో జరిగిన ఈ కార్యక్రమానికి మర్రిగూడ ఎస్సై మునగాల కృష్ణారెడ్డి నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శివన్నగూడ గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాల నుంచి తమను తాము కాపాడుకోవాలంటే జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు. కుటుంబ భద్రత కోసమే ప్రతి ఒక్కరూ బాధ్యతగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జంగిలి శాంతమ్మ మల్లయ్య, వార్డు సభ్యులు పూల సతీష్, బర్ల మంగమ్మ శంకరయ్య, మేడిపల్లి వెంకటయ్య, మల్లం అంజయ్య, మేడ రమణమ్మ పుష్పరాజ్, పొగాకు శ్రీలత ఇంద్రయ్య పాల్గొన్నారు. అలాగే శివన్నగూడ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముడిగ నరసింహ , మోర నరసింహ, మునగాల వెంకట్ రెడ్డి, దేప శ్రీనివాసరెడ్డి, చిలుకూరి యాదయ్య, వాయిల్లా సోమయ్య, పంగ యాదయ్య,జిట్ట గణేష్, రమేష్, మానే రాములు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శివన్నగూడలో రమేష్ కు ఘన సత్కారం

**మర్రిగూడ జనవరి 16 ప్రభాతవార్త**



బీమా రంగంలో అంతర్జాతీయ అవార్డు సాధించిన సందర్భంగా శివన్నగూడ గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి శాలువాతో రమేష్ ను సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరికి జీవిత బీమా తప్పనిసరి అని పేర్కొన్నారు. కుటుంబ బాధ్యతలు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పిల్లల చదువులు, వివాహాలు వంటి కీలక దశల్లో కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడంలో లి౹ది బీమా ఎంతో కీలకమని అన్నారు. బీమా రంగంలో విశేష సేవలు అందిస్తూ, వ్యాపారంలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా రమేష్‌కు వరుసగా మూడోసారి అంతర్జాతీయ అవార్డు రావడం గర్వకారణమని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత ఉరిపక్క మహేందర్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యా-క్రీడా రంగాల్లో యువతను ప్రోత్సహించాలి

**ఎర్రిగూడ జనవరి 16 ప్రభాతవా**
య్తువత లక్ష్యాన్ని నిర్దేశించుకొని క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని యరగండ్లపల్లి గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు. మండలంలోని యరగండ్లపల్లిలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముత్యాలమ్మ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ (సీజన్-3) శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఫైనల్ మ్యాచ్ అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రదాన కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్ యాదవ్ విజేతలకు నగదు బహుమతులు, ట్రోఫీలను అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో ప్రథమ బహుమతి రెడ్డగొని గణేష్ టీమ్‌కు రూ.25,000, ద్వితీయ బహుమతి ఐతగొని శ్రీరామ్ టీమ్‌కు రూ.15,000, తృతీయ బహుమతి ఆవంచల దర్శన్ టీమ్‌కు రూ.10,000 నగదు బహుమతులు అందజేశారు. మిగతా టీమ్‌లకు ప్రోత్సాహక బహుమతులు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ యువతను విద్యా, క్రీడా రంగాల్లో ప్రోత్సహించడమే తన లక్ష్యమని తెలిపారు. యువత అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, వార్డు సభ్యులు, టోర్నమెంట్ నిర్వాహకులు, యువకులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

చిట్యాల రూరల్, జనవరి 16, ప్రభాతవార్త :క్రీడల్లో గెలుపోటములు సహజమని చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ అన్నారు. క్రమశిక్షణ, అంకితభావంతో క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబర్చాలని, ఓడిన వారు నిరుత్సాహపడకుండా మరింత సాధన చేయాలని సూచించారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో ఈరమల్ల లలిత జ్ఞాపకార్థం ఆమె కుమారులు తిరుపతి, బాలకృష్ణ, మహేష్ సహకారంతో రెండు రోజులుగా నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన జట్టుకు రూ.5,016 నగదు బహుమతి, రన్నరప్‌గా నిలిచిన జట్టుకు రూ.3,016 నగదు బహుమతిని గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రీడలు యువతను శారీరకంగా, మానసికంగా దృఢంగా మారుస్తాయని పేర్కొన్నారు. గ్రామంలో ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి యువకులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. యువత క్రీడలు, వివిధ పోటీల్లో చురుగ్గా పాల్గొని తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్



ఆవుల సుందర్ యాదవ్, ఉపసర్పంచ్ బెల్లంకొండ లావణ్యరఘు, వార్డు సభ్యులు రుద్రారపు లక్ష్మణ్, పల్లపు పరమేశ్వరి ప్రశాంత్, ఈరమల్ల దయాకర్, వలిగొండ కవిత సత్యనారాయణ, దేశపాక మధు, నందిపాటి పార్వతమ్మ-బాలయ్య, పెరక రాజులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జగదీష్, చరణ్, నరేష్, ఆవుల కిరణ్, బాలరాజు, శ్రీను, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

చిట్యాల, జనవరి 16, ప్రభాతవార్త



మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు చట్టభద్రతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బిసి యువజన సంఘం నాయకుడు ఎడ్ల మహలింగం డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలలో భాగంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని కోరారు. జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల మరియు మున్సిపల్ రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. అనంతరం స్థానిక తహసీల్దార్ విజయ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మనీల్, రాజారాం తదితరులు ఉన్నారు.

## వాటర్ క్యాన్లు పంపిణీ చేయడం అభినందనీయం



చిట్యాల రూరల్, జనవరి 16, ప్రభాతవార్త :

గ్రామంలో ప్రజల అవసరాలను గుర్తించి ఉచితంగా వాటర్ క్యాన్లు పంపిణీ చేయడం అభినందనీయమని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాతి శ్రీనివాస్ గౌడ్ తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన 400 వాటర్ క్యాన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులకు అందజేశారు. ఈసందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ పండుగలు ఆనందంతో పాటు సేవాభావాన్ని పెంపొందించాలన్నారు. ప్రభుత్వాలు చేసే అభివృద్ధితో పాటు ఇలాంటి వ్యక్తిగత సేవా కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను స్వయంగా తెలుసుకుని స్పందించిన శ్రీనివాస్ ను అభినందించారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అరూరి శ్రీశైలం, బొంతల రామకృష్ణారెడ్డి, బైకాని శ్రీశైలం యాదవ్, కొలను సతీష్ గౌడ్, ఏపూర్ సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్‌త స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## పిట్టంపల్లి రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



చిట్యాల రూరల్, జనవరి 16, ప్రభాతవార్త

:చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో రెడ్డి సంఘం సమావేశాన్ని సంఘం మాజీ అధ్యక్షుడు గెలపాటి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం పెద్దలు, సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడిగా తుమ్మల వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా బండారు లింగారెడ్డి, తుమ్మల లక్ష్మారెడ్డి, కోశాధికారిగా సామ సీతారామిరెడ్డిలతో పాటు బిల్లపాటి రోషిరెడ్డి, కొంతం బాల్ రెడ్డి, సింగిరెడ్డి ప్రతాపరెడ్డి, దేవరపల్లి సత్తిరెడ్డి, బిల్లపాటి నర్సిరెడ్డి, ముదుపు నరేష్ రెడ్డి, దేవరపల్లి మల్లారెడ్డి, సింగిరెడ్డి శివారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘ ఐక్యతతో పాటు సామాజిక అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేయాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సామ మహేందర్ రెడ్డి, తుమ్మల నాగరాజు రెడ్డి, బండారు ప్రభాకర్ రెడ్డి, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, బిల్లపాటి శ్రీనివాస్ రెడ్డి, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బండారు మధుసూధన్ రెడ్డి, సింగిరెడ్డి గోపిరెడ్డి, సింగిరెడ్డి అనంతరెడ్డి, తుమ్మల మధుసూదన్ రెడ్డి, తుమ్మల శ్రీకాంత్ రెడ్డి, దేవరపల్లి దినేష్ రెడ్డి, తుమ్మల కృష్ణారెడ్డి, కొమురెల్లి సంతోష్ రెడ్డి, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, బండారు జానారెడ్డి, కొమురెల్లి అనిల్ రెడ్డి, సింగిరెడ్డి బాల్ రెడ్డి, బండారు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా కైట్ ఫెస్టివల్..



చిట్యాల రూరల్, జనవరి 16, ప్రభాతవార్త :

సంక్రాంతి సంబరాల్లో భాగంగా చిట్యాల మండలంలోని వెలిమినేడు, పిట్టంపల్లి, బొంగోనిచెర్వు గ్రామాల్లో శుక్రవారం నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రఘుమా రెడ్డి ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహంగా పతంగులను ఎగరవేసి సందడి చేశారు. పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఏనుగు రఘుమా రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాలు రైతుల పండుగలని, ప్రజలంతా ఐక్యంగా ఉండి పండుగలను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. యువత సామాజిక, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సమాజాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిట్టంపల్లి, బొంగోనిచెర్వు గ్రామాల సర్పంచ్‌లు అందె అండాలు రాములు యాదవ్, కట్ట ఆశయ్య, వెలిమినేడు, బొంగోనిచెర్వు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, కందాటి మహేందర్ రెడ్డి, పిట్టంపల్లి, బొంగోనిచెర్వు గ్రామాల ఉపసర్పంచ్‌లు నారగోని నాగరాజు యాదవ్, సామిడి సాయికృష్ణ రెడ్డి, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, వార్డు సభ్యులు వరికుప్పల సంగీత సుధాకర్, చిర్రగోని శ్రీశైలం, దేశబోయిన మంజుల మల్లేష్, మంకాల లింగస్వామి, చింతకింది వెంకటేష్, నాతి స్వామి, బరిశెట్టి గోవర్ధన్, మెడగోని యాదయ్య, మెడగోని సత్తయ్య, బొంతల నరేందర్ రెడ్డి, కర్నాటి మల్లారెడ్డి, అందె చందు యాదవ్, జక్కలి రాజు, అందె శివ, మంకాల నరేందర్, పల్లె మల్లేశ్, చిరగోని శ్రీశైలం, చెరుకు నాగరాజు, పంది భాస్కర్, గాదె ప్రశాంత్, మేడి మహేష్, కట్ట దయానంద్, కొండే మహేష్, వడ్డెపల్లి చింటు, ఏనుగు శ్రీను రెడ్డి, మేడగోని సురేష్, దేవిరెడ్డి అనిల్ రెడ్డి, దేవరపల్లి నవీన్ రెడ్డి, కొండా రాజు, చిన్నం వెంకటేష్, వరికుప్పల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కల్మెరలో ఘనంగా ముగ్గుల పోటీ

కట్టంగూర్, జనవరి 16, ప్రభాతవార్త,



మండలంలోని కలిమెర గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఆ గ్రామ సర్పంచ్ తోటకూరి జలజ యాదయ్య ఉపసర్పంచ్ కంభంపాటి లింగమ్మ యాదయ్య గౌడ్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తోటకూరి జలజ యాదయ్య మాట్లాడుతూ ముగ్గుల పోటీలు మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమన్నారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు గుంటకండ్ల దామోదర్ రెడ్డి కవిత దంపతులు బహుమతులను తమ సొంత ఖర్చులతో అందజేశారు. అదేవిధంగా వీరు గ్రామంలో పలువురికి ఆర్థిక సాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గుంటకండ్ల దామోదర్ రెడ్డి కవిత దంపతుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నాగోజు వెంకటాచారి, వార్డు సభ్యులు చింతపల్లి నరేందర్, ఖమ్మంపాటి శ్రీను, పాదూటి శశికళ, గ్రామస్తులు పెద్దలు గుంటకండ్ల మధుసూదన్ రెడ్డి, బొల్లోజు వెంకటాచారి, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, బత్తుల వెంక రెడ్డి, గాదగోని రామలింగయ్య, మహిళలు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు



చిట్యాల, జనవరి 16, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని ఒకటో వార్డు శివనేనిగూడెంలో సంక్రాంతి ముగ్గుల పోటీల నిర్వహించారు. మహిళ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, రాష్ట్ర నాయకుడు రుద్రవరం లింగస్వామి, బహుమతుల దాత కన్నెబోయిన శ్రీధర్, చిలుముల బాల్ రెడ్డి, రుద్రవరం కృష్ణయ్య, గాదె లింగస్వామి, రుద్రవరం స్వామి, దశరథ, సునీల్, సహదేవ్, ఎడ్ల మహాలింగం తదితరులు ఉన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి గుడి నిర్మాణ కమిటీ ఎన్నిక

చిట్యాల రూరల్, జనవరి 16, ప్రభాతవార్త :

చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ మల్లికార్జున స్వామి గుడి నిర్మాణ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణ కమిటీ నూతన చైర్మన్‌గా సామ రాంరెడ్డి, వైస్ చైర్మన్‌గా తుమ్మల వెంకట్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గుడి నిర్మాణాన్ని భక్తుల సహకారంతో త్వరితగతిన పూర్తిచేయాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బండారు లింగారెడ్డి, కొమురెల్లి మోహన్ రెడ్డి, సామ మహేందర్ రెడ్డి, బిల్లపాటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల శ్రీకాంత్ రెడ్డి, బండారు భరత్ రెడ్డి, కొమురెల్లి సంతోష్ రెడ్డి, బిల్లపాటి ప్రశాంత్ రెడ్డి, కొంతం రవీందర్ రెడ్డి, తుమ్మల లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి గోపిరెడ్డి, సింగిరెడ్డి అనంతరెడ్డి, బిల్లపాటి రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల వార్డుల రిజర్వేషన్ల ప్రక్రియ ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా చేయాలి

నల్గొండ. ప్రభాతవార్త. ప్రతినిధి జనవరి **16**





శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ల విషయమై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రిజర్వేషన్ల అమలుకై జీవో ప్రకారం అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మున్సిపాలిటీల్లో వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేసే సమయంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో ను తప్పనిసరిగా అనుసరించాలని తెలిపారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయించిన రిజర్వేషన్లు నిబంధనల ప్రకారం, పారదర్శకంగా అమలు చేయాలన్నారు. గత ఎన్నికల రిజర్వేషన్ డేటా, జనాభా గణాంకాలు, రొటేషన్ విధానం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలోని వార్డుల వివరాలు, రిజర్వేషన్ పట్టికలను ముందుగానే సిద్ధం చేసి జిల్లా యంత్రాంగానికి సమర్పించాలని, అవసరమైన చోట స్పష్టత కోసం వెంటనే సంప్రదించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ సవ్యంగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు రెవిన్యూ అదన ‍పు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు

## ఆర్మీలో ఉద్యోగం సాధించిన రాయని పాలెం వాసి...బిల్లా కంటి విష్ణు

పెద్ద అడిశర్లపల్లి, **16** జనవరి ప్రభాతవార్త:



నల్లగొండ జిల్లా గుడిపల్లి మండలం రాయనిపాలెం గ్రామానికి చెందిన బిళ్ళ కంటి మీనయ్య నాగమ్మ దంపతుల కుమారుడు బిల్ల కంటి విష్ణు చిన్నతనం నుంచి దేశ సేవలో భాగస్వామి కావాలనే అతని కోరిక, పేదరికం సైతం లెక్కచేయకుండా మారుమూల గ్రామంలో ఉంటూ కృషి పట్టుదలతో విద్యను అభ్యసించి ఆర్మీ ఉద్యోగానికి సెలెక్ట్ అయ్యాడు, విష్ణు ఆర్మీలో ఉద్యోగం పొందడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు, మిత్రులు అందరూ అభినందనలు తెలిపారు,

# అధికారులు...ప్రజల కష్టాలను పట్టించుకోండి

.. ప్రమాదాలకు కేరాఫ్ గా మారిన అండర్పాస్

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి **16** నార్కెట్పల్లి



మండలం లో నార్కెట్పల్లి నుండి మునుగోడు కు వెళ్లే రైల్వే అండర్ పాస్ వద్ద భారీగా నీరు నిలిచి ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఏనుగుల దొరి, చౌడంపల్లి, బ్రాహ్మణ వెల్లంల, ఔరవాణి, ఎల్లికట్టే తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు ఈ అండర్ పాస్ నుండే ప్రయాణం చేయడం వల్ల ఇక్కడ నిలిచిపోయి ఉన్న నీళ్ల కారణంగా వాహనాలు జారి పడిపోవడం, దీంతో ప్రమాదవశాత్తువారికి గాయాలు అవడం పరిపాటిగా సాగిపోతోంది. అధికారులు స్పందించి ఎండిఓ, గ్రామపంచాయతీ కార్యదర్శి, ఆర్ అండ్ బి ఏ ఈ, అన్ని శాఖల వారు సమన్వయంతో సమస్యను పరిష్కరించి ప్రజలకు మేలు చేయాలని బ్రాహ్మణ వెల్లంల మాజీ ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య కోరారు. అండర్పాస్ వద్ద నుండి నీరు ప్రవహించే మార్గంలో మట్టి పేరుకుపోయి ఉంది, దానిని తొలగించకపోవడంతో శుక్రవారం మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తున్న భార్యాభర్తలు వారి కుమారుడు అండర్ పాస్ వద్ద బురదతో కూడిన నీరు నిలిచిపోవడం వల్ల జారీ పడిపోయి ప్రమాదానికి గురయ్యారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. రెండు మూడు రోజుల్లో సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టకపోతే అన్ని గ్రామాల ప్రజలతో ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## మున్సిపాలిటీ ఎలక్షన్లలో బిజెపి ఘనవిజయం పట్ల సంబరాలు

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి **16**



మహారాష్ట్రలో మున్సిపాలిటీ ఎలక్షన్లో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల నార్కట్పల్లి లో బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బిల్లకంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. శుక్రవారం నార్కెట్పల్లి లో నల్గొండ సర్కిల్ వద్ద టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్, 1 వ వార్డు సభ్యులు వడ్డగోని రామలింగం, పాలకూరి రమేష్, సురిగి నాగరాజు, పసునూరి సంపత్, రావుల తిరుమలేష్ పామనగుండ్ల శివ, నడింపల్లి పార్థసారథి పుల్లంల నవీన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారికి కిరీటాలు బహుకరించిన దాతలు

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి **16**



నార్కెట్పల్లి మండలంలోని షాపల్లి గ్రామంలో స్వయంభుగా కొలువుదీరిన శ్రీ శ్రీ కమలాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో స్వామి అమ్మవారి విగ్రహాలకు హైదరాబాద్ వాస్తవ్యులైన కంచర్ల మధుసూదన్ రెడ్డి దంపతులు రెండు వెండి కిరీటాలను బహుకరించి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి కిరీటాలను స్వామి అమ్మవార్లకు ధరింపజేసి భక్తులను భక్తులకు వేదాశీస్సులు అందజేశారు. ఆలయ అభివృద్ధికి దాతలు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని ఆలయ ప్రధాన అర్చకులు కారంపూడి నరసింహాచార్యులు కోరారు.

## సమస్యల పరిష్కారమే బీఆర్ఎస్ లక్ష్యం

చిరుమర్తి లింగయ్య.

చిట్యాల, జనవరి **16**, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారామే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తోందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మున్సిపాలిటీలోని ఐదవ వార్డులో శుక్రవారం ఆయన ఇంటింటా పర్యటించి స్థానికుల సమస్యలను తెలుసుకుని మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పాలనలో మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. అయితే గత రెండేళ్లుగా చిట్యాల పట్టణంలో కొత్త అభివృద్ధి పనులు ప్రారంభించకపోవడమే కాకుండా, గతంలో చేపట్టిన అసంపూర్తి పనులను కూడా పూర్తి చేయడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, నాయకులు జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, పోకల రాములు, ఆగు అశోక్, కోనేటి రాములు, దయ్యాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మల్లారెడ్డిని పరామర్శించిన నాయకులు

నార్కెట్‌పల్లి ప్రభాతవార్త జనవరి **16**



మండలం ఏనుగులదురు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాల మల్లారెడ్డి ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడిపోయి గాయాల పాలవడంతో నల్లగొండ ఐకాన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న గ్రామ ఉపసర్పంచ్ పులిజాల నర్సింగరావు, మాజీ డైరెక్టర్ పొన్నాల యాదిరెడ్డి, ఉపాధ్యక్షుడు పన్నాల దయాకర్ రెడ్డి తదితర నాయకులు ఆసుపత్రిలో ఆయనని కలుసుకొని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మల్లారెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా 'వార్త' దినపత్రిక

**సమస్యలను నిరంతరం వెలికితీయడం అభినందనీయం'వార్త' నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు**



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**
ప్రజల సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చి, వాటిని ప్రభుత్వ దృష్టికి చేరవేసే వారధిగా 'వార్త' దినపత్రిక నిరంతరం పనిచేస్తోందని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు ప్రశంసించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన 'వార్త' నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ స్థాయి సమస్యల నుంచి జిల్లా స్థాయి అభివృద్ధి అంశాల వరకు సమగ్రంగా కవర్ చేస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తున్న 'వార్త' పాత్ర అభినందనీయమన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను ప్రతిబింబిస్తూ, పాలనలో పారదర్శకతకు తోడ్పడే విధంగా వార్తా కథనాలు ఉంటున్నాయని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అవగాహన కల్పించడం, పరిపాలనలోని లోపాలను నిర్మాణాత్మకంగా ఎత్తిచూపడం ద్వారా వ్యవస్థ మెరుగుదలకు దోహదపడుతున్నందుకు 'వార్త'ను ప్రత్యేకంగా అభినందించారు. మీడియా బాధ్యతాయుత పాత్ర పోషించినప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని ఆయన అన్నారు. .ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు ఆర్డిఓ కృష్ణారెడ్డి , యాదాద్రి భువనగిరి జిల్లా వార్త బ్యూరో ఇంచార్జి పురుగుల మల్లేశం, భువనగిరి ఆర్ .సి ఇంచార్జి ఆరుముల్ల సుదర్శన్, వార్త దినపత్రిక విలేకరులు ఉప్పల రమేష్ ,ఎమ్మె బాలరాజు, దేవరపల్లి శ్రీనివాస్ రెడ్డి, పెండెం రవి,తాళ్ళపాక మహేష్ ,జహంగీర్, కుల్లసిద్ధులు , పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న చర్యను ప్రజలు తిప్పి కొట్టాలి

**:రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి**



**రామన్నపేట జనవరి 16 ప్రభాతవార్త:**
సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రను గ్రామీణ ప్రజలు తిప్పి కొట్టాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. జనంపల్లి గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ రాష్ట్రాలపై భారాన్ని మోపుతూ కేంద్ర ప్రభుత్వ బాధ్యత నుండి తప్పుకునే ప్రయత్నం చేస్తూ పేరును సైతం మార్చే కుట్ర చేస్తుందని అన్నారు. గ్రామాల్లో పేదలు వ్యవసాయ కూలీలకు కాస్త ఉపాధి, ఆర్థిక వెసులుబాటు ఆత్మగౌరవం కలుగుతుందని ఉపాధి హామీ చట్టాన్ని రూపుమాపేందుకు ప్రయత్నిస్తున్న బిజెపి కుట్రను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపిటిసి వేమవరపు సుధీర్ బాబు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామ శాఖ కార్యదర్శి పులి బిక్షమయ్య,, నాయకులు పండుగ రాజమల్లు, సంగిశెట్టి మార్కండేయ, మాజీ సర్పంచి రాచమల్ల పర్వతాలు, అక్కెనపల్లి వీరయ్య,, వార్డు సభ్యులు పండుగ రజిత, అక్కెనపల్లి కలమ్మ, సంగిశెట్టి శివాజీ, అక్కెనపల్లి శివ, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కందుల హనుమంతు, సిఐటియు మండల నాయకులు వంగాల మారయ్య, దేశపాక రవి,శ్రీకృష్ణ, పుట్టల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు నిరసించండి

**రామన్నపేట, జనవరి 16 ప్రభాతవార్త:**
బిజెపి ప్రభుత్వం అవలంబించే కార్మిక, రైతు,వ్యవసాయ కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమించాలని వ్య.కా.స, రైతు సంఘం, సిఐటియు జిల్లా కార్యదర్శులు కొండమడుగు నర్సింహ్మా, మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం, పిలుపునిచ్చారు. లేబర్ కోడ్స్,విబిజి రాంజి,చట్ట, జాతీయ విత్తన, విద్యుత్ సవరణ బిల్లుల రద్దుకై జరిగే దేశ వ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా మూడు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మిక కర్షక యాత్ర శుక్రవారం మండల కేంద్రానికి చేరుకోగ స్థానిక సుభాష్ కేంద్రంలో జరిగిన సభలో మాట్లాడుతూ గత 11 సంవత్సర కాలంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాక రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసిందని,ఓవైపు ప్రజా సంక్షేమం అంటూ వల్లిస్తూనే పాలనలో కార్పోరేట్ సంస్థలకు రూ.16 లక్షల కోట్ల రాయితీ ఇచ్చిందని చివరికి ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీ వంటి బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నదని ఆరోపించారు. అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్ ల అమలు, విద్యుత్ సవరణ చట్టం, విత్తన బిల్లు, వి బి జి రామ్ జి చట్టం , బీమా రంగంలో వంద శాతం విదేశీ పెట్టుబడులు అనుమతి ఇస్తూ ప్రజలపై పెనుబారం మోపుతున్నదని, కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఆందోళనలో కార్మికులు,రైతులు,వ్యవసాయ



కార్మికులు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వ్య.కా.స. జిల్లా ఉపాధ్యాక్షులు జల్లెల పెంటయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి , సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు గొరిగె సోములు, జిల్లా నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, రైతుసంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గన్నెబోయిన విజయ్ భాస్కర్, బోయిన ఆనంద్, ఐలు జిల్లా కార్యదర్శి మామిడి వెంకటరెడ్డి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నకిరేకంటి రాము,ఎన్.పి.ఆర్.డి జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు వంగాల మారయ్య ప్రజానాట్యమండల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంటపాక శివకుమార్, ఈర్లపల్లి ముత్యాలు, నరసింహ, బల్గురి అంజయ్య, బామండ్లపల్లి బాలరాజు,అప్పం సురేందర్, నాగాటి ఉపేందర్, మునుకుంట్ల లెనిన్,శ్రవణ్ కుమార్, పుట్టల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్, ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం

**బీబీనగర్, జనవరి 16 ప్రభాతవార్త:**
మండలంలోని గూడూరు గ్రామంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో సంక్రాంతి సందర్భంగా గ్రామపంచాయతీ వద్ద ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలో మొదటి రెండవ స్థానంలో నిలిచిన వారికి రూ.1500,రూ.1000 నగదు బహుమతితో పాటు పాల్గొన్న ప్రతి మహిళకు రూ.500 నగదు బహుమతిని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి అందజేశారు. క్రికెట్ క్రీడల్లోకి వెళ్లి పొందిన మొదటి స్థానంలో నిలిచిన జట్టులకు రూ.15000, రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.5000 చొప్పున బద్దం వాసుదేవ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి, సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్, ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## సంక్రాంతి ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల ప్రధానం

**బీబీనగర్, జనవరి 16 ప్రభాతవార్త:**



సంక్రాంతి సందర్భంగా మండలంలోని వెంకిర్యాల గ్రామంలో డివైఎఫ్ఐ, ఎర్రోళ్ల ఉపేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఎస్ఎల్ఎన్ పిడియస్ ప్రాపర్టీ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ మాదాసు బాలకృష్ణ, బాల్ద దయాకర్, కంటేకర్ రాహుల్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, గడ్డం వెంకటేష్, లింగాల అరుణ బహుమతులకు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతల నాగలక్ష్మి ్మ, ఉప సర్పంచ్ జిలకపల్లి లక్ష్మి ్మ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాకారులకు అభినందించిన మల్లగారి శ్రీనివాస్



**బీబీనగర్ జనవరి 16 ప్రభాతవార్త:**
మండల పరిధిలోనిపెద్ద పలుగు తండ గ్రామంలోసంక్రాంతి సందర్భంగా నిర్వహించిన గుర్రాలదండి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కు హాజరైన గెలుపొందిన క్రీడాకారులను ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గంలో వెళ్లకుండా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు యువకులపై కూడా ఉందని అన్నారు. గ్రామీణ క్రీడలు యువతను మానసికంగా ఉల్లాసంతో పాటు శారీరకంగా దృఢంగా తయారు కావడానికి ఎంతో గానో దోహదపడుతున్నాయని, ప్రతి క్రీడాకారుడు తన చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని తన నైపుణ్యాన్ని ప్రదర్శించి విజయం సాధించి,క్రీడ స్ఫూర్తితజ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ టంటం భార్గవ్, బీఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శి జక్కినగేష్, మాజీ ఉపసర్పంచ్ బానోత్ నరేందర్ నాయక్, మాజీ సర్పంచ్ బుచ్చల్ నాయక్, సంతోష్ నాయక్,నరేష్ నాయక్, స్వామి నాయక్, రమేష్ నాయక్, దేవేందర్ నాయక్,సుమన్ నాయక్, జై రామ్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ దస్రు నాయక్ శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా చౌల్లరామారం గ్రామంలో క్రీడా పోటీలు

**అడ్డగూడూరు, జనవరి 16 ప్రభాత వార్త:**
మండలంలోని చౌల్లరామారం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామానికి చెందిన శ్రీరామ మిత్రమండలి యూత్ ఆధ్వర్యంలో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు గ్రామ యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు గురువారం నిర్వాహకులు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు తెలిపారు.

## పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సాయం

**మాడుగులపల్లి, జనవరి 16ప్రభాతవార్త**

పేద విద్యార్థుల చదువు, వారి ఆశలకు, ఆశయాలకు, ఆర్థిక ఇబ్బందులు కారణం కాకూడదని, ఆర్థిక ఇబ్బందులతో చిన్నారుల, ఆశలు ఆవిరి కాకూడదని, వారి ఆశయాలు, వారి జ్ఞానం బాల్యం లోనే వాడి పోకూడదని, ఇసుక బావి గూడెం గ్రామానికి చెందిన పేద విద్యార్థుల చదువులకు సర్పంచ్ కల్లూరి అనిత వెంకట్ రెడ్డి ల,సహకారం తో, కల్లూరి గోపమ్మ బాబీరెడ్డి లు గ్రామం లోని,13 మంది విద్యార్థులకు, 1 లక్ష రూపాయలను అందచేశారు. ఈ సహాయం పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు కొంత మేర ఉపయోగపడుతుందని ఆశిస్తూ,, భవిషత్తులో గ్రామంలోని పేద విద్యార్థుల చదువుకు మరింత ప్రోత్స హం తో,ఆర్థికంగా ఆదుకుంటామని,



గ్రామం లోని అంగన్వాడీ కేంద్రానికి, 6000 రూపాయలను అందచేసినట్లు, సర్పంచ్ అనిత తెలిపారు. కార్యక్రమం లో వారి వెంట విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,కాంగ్రెస్ నాయకులు గ్రామస్థులున్నారు.




## ప్రజా సమస్యలను ప్రచురించుటలో వార్త ముందంజ

**.ఎస్ ఐ క్రిష్ణయ్య**

**మాడుగులపల్లి, జనవరి 16ప్రభాతవార్త**

పత్రికలు ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారదులని, ప్రజా స్వామ్యం లో,విలువలతో కూడిన కథనాలను ప్రచురించే తెలుగు దినపత్రిక లలో, వార్తల ను ప్రచురించడంలో, వార్త పత్రిక ముందుందని,1996 లో స్థాపించిన వార్త పత్రిక ఉమ్మడి రాష్ట్రం లో ప్రత్యేక గుర్తింపు పొంది,ఇప్పటి కీ ప్రజా సమస్యలపై, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పని



చేస్తుందని,తెలుగు దినపత్రి కలలో,వార్త పత్రిక కు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని శుక్రవారం,వార్త 2026 కాలమని ఆవిష్కరణ అనంతరం ఎస్ ఐ క్రిష్ణయ్య మాట్లాడారు.అయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మహిళలకు చీరలు పంపిణీ



**మిర్యాలగూడ, జనవరి 16 ప్రభాతవార్త**

పట్టణంలోని 28వ వార్డులో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ ఎస్ పార్టీ వార్డు ఇంచార్జి గంగుల బిక్షం ఉమా మహేశ్వరీ యాదవ్ ల ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మహిళలు యువతులు పెద్ద సంఖ్యలో హాజరై అందమైన ముగ్గులు వేసి అలరించారు. ఉత్తమ ముగ్గులు ప్రదర్శించిన విజేతలకు బహుమతులు అందజేసిన నిర్వాహకులు, వార్డు పరిధిలోని 600 మంది మహిళలకు చీరలు పంపిణి చేశారు. కార్యక్రమంలో రవి, అరుణ్, బ్రాహ్మచారి, వెంకన్న, పద్మ, కైలి, నాగమణి, రవి, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన

**మిర్యాలగూడ, జనవరి 16 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఉద్యమాలతో తిప్పి కొట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. అఖిల భారత కిసాన్ సభ పిలుపు మేరకు శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యానర్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యవసాయ కూలీలకు వ్యతిరేకంగా అనేక చట్టాలు తీసుకొచ్చిందన్నారు. పోరాటాలతో సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని విమర్శించారు. వికాసత్ భారత్ విబీ జీ రాంజీగా పేరు మార్చారని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని ప్రైవేటు పరం చేసేందుకు కొత్త చట్టాలు తెస్తున్నారని చెప్పారు. ఉపాధి హామీ పథకానికి యధావిధిగా కొనసాగించి పని దినాలు పెంచాలన్నారు. రైతులు పండించిన పంట కు కనీస మద్దతు ధర అందేలా



ప్రభుత్వం చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికల కోసం తెచ్చిన 4 లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, కోడిరెక్క మల్లయ్య, వెంకట్ రెడ్డి, గోవింద్ రెడ్డి వెంకటేశ్వర్లు, భాషా తదితరులు పాల్గొన్నారు

## ఓట్లు కొల్లగొట్టేందుకే ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తులు

**మిర్యాలగూడ, జనవరి 16 ప్రభాతవార్త**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు కొల్లగొట్టేందుకే, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులకు కాంగ్రెస్ పార్టీ తెర లేపిందని బీజేపీ పార్టీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిలుకూరి రమాదేవి శ్యామ్ ఆరోపించారు. శుక్రవారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ గతంలో ప్రజాపాలన పేరుతో అన్ని వార్డులలో మీటింగులు పెట్టి తీసుకున్న అప్లికేషన్ల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్ధిదారులకు పంచడంలో నిరక్ష ‍ ‍ ‍ ్యం వహిస్తున్న ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్, మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రజలను మరోసారి మోసం చేస్తున్నాడన్నారు. మున్సిపాలిటీ పరిధిలో భూమిని సేకరించకపోగా, ఎలాంటి ప్రభుత్వగెజిట్ లేకుండా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామంటూ కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని గుర్తించి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

## ఎస్ కే యం ఆధ్వర్యంలో నిరసన

**మిర్యాలగూడ, జనవరి 16 ప్రభాతవార్త**

ఎస్.కే.యం. జాతీయ కమిటీ పిలుపు మేరకు నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం బిజెపి కేంద్ర ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యతిరేక నిర్ణయాలకు మిర్యాలగూడలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, ఏఐకేఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు కర్షకులకు 99 శాతం ప్రజలకు వ్యతిరేకమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని, అందుకు నిరసిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయికింది



సైదులు, వస్కుల సైదమ్మ, అంజనపల్లి రామలింగం, పోతుగంటి కాశి, గువ్వల సైదులు, ఏపురి రవి, గువ్వల యాదమ్మ, రెమడాల వస్కుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**పెద్దవూరజనవరి 16 ప్రభాతవార్త**



మండల పరిధిలోని జక్కలోనిబావి గూడెం లో బాధితుడు జక్కల ంజనేయులుకు ఆరు నెలల క్రితం విద్యుత్ షాక్ తగలడంతో కాలును కోల్పోయారు అన్న విషయాన్ని రమావత్ రమేష్ నాయక్ ద్వారా తెలుసుకొని గురువారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, టిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రవి నాయక్, రెండవ వార్డ్ నెంబర్ శ్రీను నాయక్, మాజీ వార్డ్ నెంబర్ నరేందర్ రెడ్డి, రమేష్ నాయక్, రవి నాయక్, మకట్ లాల్, మణి, సందీప్, సేవ, రమేష్, కొండల్, యాదయ్య, శ్రీరాములు, గోన్య నాయక్, పవన్, సురేష్, వంశీ, షేక్ ముస్తాఫ, చామల మధుసూదన్ రెడ్డి, పర్వేదుల ఆదిరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు నమ్మకండి

**మిర్యాలగూడ.జనవరి 16, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినప్పటికీ మిర్యాలగూడ పట్టణ అభివృద్ధికి వారు చేసింది ఏమీ లేదని మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలను మోసం చేసేందుకు వారు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని బారాస రాష్ట్ర యువజన నాయకులు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న ప్రమాదకర రాజకీయ క్రీడలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పట్టణంలో నాలుగు ఫ్లై ఓవర్ల నిర్మాణం కాగితాలకే పరిమితమైందని, మిర్యాలగూడ పట్టణాభివృద్ధికి గత బారాస ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు వేల కోట్ల అభివృద్ధి నిధులతో పట్టణ సమగ్రాభివృద్ధికి కృషి చేశారని, అదే అభివృద్ధి ప్రస్తుతం ప్రజల కళ్ళ ముందు కనపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు అంటూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఎలాంటి ప్రభుత్వ జీవో లేకున్నప్పటికీ కాంగ్రెస్ నాయకులు వాళ్ళ ఇళ్ల వద్దనే ఫారాలు నింపుతున్నారన్నారు. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే లబ్ధిదారులు కులం ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అంటూ స్థానిక




రెవిన్యూ కార్యాలయం చుట్టూ సెలవు దినాల్లో తిరగడం శో చనీయమన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో తప్పుడు పారాలింపించి ఎన్నికల తర్వాత ప్రజలు నట్టేట ముంచేందుకు కాంగ్రెస్ సిద్ధమైందన్నారు. హెల్మెట్లకు ఉచిత ఆశలకు ప్రజలు లొంగవద్దని అభివృద్ధి కాంక్షి ంచే వారికే మద్దతు తెలుపుదామన్నారు.

## మృతుని కుటుంబానికి రూ. 20 వేలు ఆర్థిక సహాయం

**చౌటుప్పల్, జనవరి 16 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పబ్బు బిక్షపతి గౌడ్ అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి బిక్షపతి గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తమ వంతుగా రూ. 20 వేలు ఆర్థిక సహాయం చేశారు.నేలపట్ల గ్రామ సర్పంచ్ గంగాపురం వసంత నాగేష్ గౌడ్, మాజీ సర్పంచ్ గుండు మల్లయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాలమాకుల నరసింహ, 5వ వార్డ్ మెంబర్ పాలమాకుల నర్సింగ్, మాజీ వార్డ్ నెంబర్ కోరగోని నరసింహ, తడక ఆంజనేయులు, పబ్బు మహేష్ గౌడ్, పబ్బు నరసింహ గౌడ్, కోరగోని ఈశ్వర్, గుండు రాజు గౌడ్, పబ్బతి వెంకటేశం, పబ్బు శేఖర్, గుండు కిష్టయ్య, కోరగోని యాదయ్య, పాలమాకుల రమేష్, మేడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాల్ ఎన్నికలలో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**నేరేడుచర్ల జనవరి 16 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపల్ఎన్నికల లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు కోరారు శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ సిపిఎం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే



సిపిఎం అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని ఆయన అన్నారు, ప్రజా సమస్యలే ప్రధాన ఏజెండగా పనిచేసే వ్యక్తులను రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందాయని అన్నారు డబ్బు మధ్యానికి ప్రలోభాలకు గురికాకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే అభ్యర్థులను ఎన్నుకున్నట్లయితే మునిసిపాలిటీలో వారి సమస్యలను ప్రశ్నిస్తారని పేర్కొన్నారు, కుల మత ప్రాంతీయ తత్వాలనుకు వ్యతిరేకంగా అభివృద్ధికి పాటుపడే అభ్యర్థులను ఎన్నుకోవాలని ఆయన కోరారు ఈ సమావేశానికి మొగిలిచర్ల రుద్రమ్మ అధ్యక్షత వహించగా సిపిఎం పట్టణ కార్యదర్శి కోదమగుండ్ల నగేష్ శాఖ కార్యదర్శి ఆఫీస్ నీలా రామ్మూర్తి కుంకు తిరుపతయ్య చంచల కృష్ణవేణి ఆనగంటి మినయ్య గుర్రం ఏసు ఆడోజ్ శ్రీనివాస్ కోదాటి సైదులు గొట్టే లింగయ్య ఎస్ కె జానీ వజ్రం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## పోలింగ్ స్టేషన్ లతుది జాబితా విడుదల

**నేరేడుచర్ల జనవరి 16 ప్రభాతవార్త**

మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికలలో భాగంగా శుక్రవారం



నేరేడుచర్ల పురపాలక సంఘం పరిధిలోని 15 వార్డులకు వార్డు లవారీగా పోలింగ్ స్టేషన్ తుది జాబితాను విడుదల చేశారు, ఈ జాబితాను పురపాలక సంఘ కార్యాలయం నందు అందుబాటులో వుంచారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వెంకటరమణ, శ్రీకాంత్ వార్డు అధికారులు పాల్గొన్నారు

## నేడు మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ ల కేటాయింపు

**నేరేడుచర్ల జనవరి 16 ప్రభాతవార్త**

మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికలలో భాగంగా ఈనెల 17న శనివారం సూర్యాపేటలోజిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ కార్యాలయం లో ఉదయం 10:30 గంటలకు ఎస్ టి ,ఎస్ సి, బి సి , జనరల్ కుసంబందించిన వార్డుల వారీగా రిజర్వేషన్లు కేటాయించబడునని మహిళల రిజర్వేషన్ లు లాటరీ ద్వారా తీయబడునని మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు

## రేవూరులో సోలార్ విద్యుత్ ప్లాంట్

**మేళ్ళచెర్వు జనవరి 16 ప్రభాతవార్త:**

మండలంలోని రేవూరు గ్రామములో పి.యం.యస్.జి., యం.బి.పై. పథకం ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ను ఏర్పాటుచేయుటకు 1088 సర్వే నెంబరులో గల 5ఎకరాల ప్రభుత్వ భూమిని ఎంపికచేసి, శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ జువ్వెనబోయిన గురవయ్య యాదవ్, ఉపసర్పంచ్ ఓరుగంటి దుర్గాభవానీ, ఎ.పి.యం. బొల్లెంపంగు సుధాకర్, కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు, నేరేళ్ళ నర్సింహారావు, నార్ల వెంకట్రావ్, పంగా నాగలక్షి ్మ, భూతం నరేశ్, సాధం విజయ్కుమార్, తొడేటి రామకోటమ్మ, ఎరకలపుడి క్రిష్ణ, పసుపులేటి కల్పన, ఎరకలపుడి వెంకటగిరి, భూతం సుజాత, డొక్కా కాశయ్య, వార్డుసభ్యులు, పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## అభ్యుదయ భావాలు కలిగిన నాయకుడు కాకి లక్ష్మారెడ్డి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 16, ప్రభాతవార్త :**

విప్లవ కమ్యూనిస్ట్ తెలంగాణ విముక్తి పోరాట యోధుడు, ఆదర్శ భావాలున్న నాయకుడు కాకి లక్ష్మా రెడ్డి అని పలువురు పేర్కొన్నారు. హుజూర్ నగర్ పరిధిలోని అమర్ నగర్ లో దివంగత కాకి లక్ష్మారెడ్డి 7 వ వర్ధంతి కార్యక్రమం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సహజ వనరుల దోపిడీ,ఆధిపత్యం



ను ప్రశ్నించే విప్లవశక్తుల నిర్మూలన లక్ష ్యంగా కొనసాగుతున్న చర్యలు పట్ల ప్రజాస్వామ్య లౌకిక వర్గాలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. నేటి సమాజంలో కాకి లక్ష్మా రెడ్డి లాంటి నాయకుల నిబద్ధత ఆచరణ కలిగిన పోరాట నాయ కుల అవసరం ఎంతైనా ఉంద న్నారు.ఈ సందర్భంగా లక్ష్మా రెడ్డి గారి జ్ఞాపకార్థం ఆయన కుటుం బ సభ్యులు అందచేస్తున్న 50 వేల రూపాయల చేయూతను ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్న మహబూబబాద్ జిల్లా పాకాల కొత్త గూడెం మండలానికి చెందిన భూపతి లక్షీ ్మ నారాయ ణ, వల్లపు కొమ్మా లు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా న్యూ డెమోక్రసీ నాయకులు నూకల చంద్రం పతాకావిష్కరణ చేయ గా సీపీఐ జిల్లా నాయకులు కం బాల శ్రీని వాస్,స్పర్శ సామాజిక అధ్యయన వేదిక మేకల సుగు ణాకర్, స్పందన సామాజిక అధ్యయన వేదిక నాయకులు పుప్పాల కృష్ణమూర్తి, టి డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు షేక్ నాగుల్ మీరా, కుటుంబ సభ్యులు అజయ్, పరాబ్ కుమార్, భాస్కర్, క్రాంతి కుమార్,కళావతి, లలిత, వనజ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగవైభ వంగా భోగిపండ్లు, పవళింపుసేవా ఉత్సవములు

**మేళ్ళచెరువు జనవరి 16 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్ కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆల యంలో శుక్రవారం ధనుర్మాన ఉత్స వ ముగింపు కార్యక్రమాలలో భాగంగా సం క్రాంతి సంధర్భముగా భోగిపండ్ల వేడుకలు, పవళింపుసేవా మహో త్స వములు, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామ స్మం న భజనలు, గుడిసేవలు అంగరంగ వైభవంగా జరిగాయి. శుక్రవారం సంద ర్భంగా అమ్మవార్లకు సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, పాలాభి షేకములు శాస్త్రోక్తముగా జరిగాయి. సుమారు 2వేల మంది భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ ఏర్పాటుచేసిన దాతలు సిద్ధం వెంకట రత్నం, లక్షీ ్మదేవి, రఘురాం, శ్రావణిలను అలయమ ర్యాదలతో ఆశీర్వదించి, సత్క రించారు. ఈ కార్య క్రమాలలో సుధర్శనం ప్రసాదా చార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నరగిరినాధుని రాఘవా చార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధాకృష్ణ మూర్తి శర్మ, మృత్యుం జయశాస్త్రి, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాత వాకిళ్ళ భానుకిరణ్ శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసా దాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భటర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## సంక్రాంతి ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 16, ప్రభాతవార్త :**

స హుజూర్ నగర్ పట్టణంలో మూడు ముత్యాలమ్మ తల్లుల గుడి సెంటర్లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లచ్చిమల్ల నాగేశ్వరరావు విజయ దంపతుల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం వార్డ్ లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని రంగురంగుల చక్కనైన ముగ్గులు వేశారు. ఈ పోటీ లో అత్యంత ఆకర్షణగా నిలిచిన ముగ్గులు వేసిన మహిళామణు లకు బహుమతులను రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ అందించా రు.

ఈ కార్యక్రమంలో చిట్యాల అమర్నాథరెడ్డి, మేళ్లచెరువు ముక్కంటి, లక్ష ్మల్ల హరీష్, వాసుదేవరావు, కొండ హరీష్ గౌడ్, పొనుగుపాటి శ్రీనివాస రా వు, అలవాల నరేష్, జానయ్య, మహిళలు పాల్గొన్నారు,






## ఘనంగా సంక్రాంతి సంబరాలు

**నేరేడుచర్ల జనవరి 16 ప్రభాతవార్త**

నేరేడుచర్ల పట్టణము మండలంలో సంక్రాంతి పండుగను గురు, శుక్రవారాలలో ఘనంగా ఉత్సాహంగా జరుపుకున్నారు, రెండవ రోజు గురువారం సంక్రాంతి, మూడవరోజు శుక్రవారం కనుమ పండుగను



అత్యంత సాంప్రదాయ సిద్ధంగా జరుపుకున్నారు, గంగిరెద్దుల ఆటలు పిండివంటలు రంగురంగుల రంగవల్లులు గాలిపటాలు పశువుల పూజతో కుటుంబ సభ్యులతో సంక్రాంతి సంబరాలను వైభవంగా జరిపారు, సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణంలో ప్రారంభమయ్యే సంక్రాంతిని కొత్త బియ్యంతో పొంగలి చేసి పితృదేవతలకు నైవేద్యం పెట్టి పిండి వంటలు నూతన వస్త్రాలు ధరించి గో పూజలు చేశారు, సంస్కృతి సాంప్రదాయాలు తో కూడిన పండుగ కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకున్నారు, మహిళలు గృహాల ముందు వేసిన రంగురంగుల రంగవల్లులతో వీధులన్నీ ముగ్గులతో నిండిపోయాయి, బంధుమిత్రుల రాకతో కొత్త అల్లుళ్లు, ఆడపడుచుల రాకతో గృహాలన్నీ సందడి నెలకొన్నాయి,

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భాస్కరుని రామారావు కన్నుమూత

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 16,ప్రభాత వార్త :**

హుజూర్ నగర్ పట్టణానికి చెందిన మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కరు ని రామారావు (90) శుక్ర వారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. కాంగ్రెస్ నాయకులు ఆయన పార్థివ దేహం పై పూలమాలలు వేసి



నివాళులర్పించి మాట్లాడు తూ హుజూర్ నగర్ పాత తాలూ కా ప్రాంతంలో నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తగా, నాయకుడి గా 40 సంవత్సరాలు పార్టీలో వివిధ హోదాల పని చేయడం తోపాటు పార్టీ అభివృద్ధికి కృషి చేసారని అన్నారు. ఆయన ఆశయ సాధ నకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకు లు ఎరగాని నాగన్న గౌడ్, తన్నీ రు మల్లి కార్జున్, దొంతగాని శ్రీని వాస్ గౌడ్, సాముల శివారెడ్డి, మన్సూర్ అలీ, గల్ల వెంకటేశ్వ ర్లు, అజీజ్ పాషా నర్సింగ్ వెంక టేశ్వర్లు, అబ్దుల్ మజీద్, ఐల వెంకన్న గౌడ్, బిఆర్ఎస్ నాయ కులు దొడ్డ నరసింహారావు, ఎండి అబ్దుల్ మతిన్, బాల నరేందర్, గుండు రామంజిగౌడ్, గంజి శివ, కోలా మట్టయ్య, సమ్మెట సుబ్బరాజు, రజాక్ బాబా అమర్ నాథ్ రెడ్డి, ఆదేర్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి - జిల్లా కలెక్టర్

**ఆలేరు,జనవరి 16, ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు నాణ్యమైన వైద్యం అందించడంలో వైద్యులు, సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు రిజిస్టర్లు, మందుల లభ్యత తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ప్రతిరోజు ఓపీ విభాగానికి ఎంతమంది రోగులు వస్తున్నారని, గర్భిణీ స్త్రీలు చెకప్‌లకు ఎంతమంది హాజరవుతున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రతి నెల జరుగుతున్న



ప్రసవాల సంఖ్యపై వివరాలు సేకరించి, ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు సమయానికి ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకునేలా ఆశా కార్యకర్తలు వారితో ఎప్పటికప్పుడు ఫోన్ ద్వారా సంప్రదింపులు కొనసాగించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని పరీక్షలు అందుబాటులో ఉన్నాయని వారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. డాక్టర్లు సమయానికి వచ్చి చికిత్స అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుకున్నారు. అలాగే ఆసుపత్రిలో మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారా, భోజనం నాణ్యత ఎలా ఉందో కూడా ఆరా తీశారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూసుకోవాలని, ఆసుపత్రి పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరిండెంట్ స్వప్న రాథోడ్, సిబ్బంది సమీరా, తహసీల్దార్ వి. ఆంజనేయులు, ఆర్ ఐ పూర్ణ చందర్,మొగులగాని కాటం తదితరులు పాల్గొన్నారు.

## అంకతి రాజుకు సత్కారం

**రాజాపేట, జనవరి 16 ప్రభాతవార్త**



రాష్ట్రంలో మొదటి సారి డిఆర్డిఎల్ డైరెక్టర్ గా నియమితులైన రాజాపేట కు చెందిన అంకతి రాజును శుక్రవారం రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభినందన సత్కారం చేశారు. సంక్రాంతి పండుగ స్వంత గ్రామమైన రాజాపేట లో కుటుంబ సభ్యులు, బంధువులు, ఆప్తులు, గ్రామస్తుల మధ్య జరుపుకునేందుకు వచ్చిన సందర్భంగా రాజును ప్రత్యేకంగా అభినందించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో అంకతి రాజును చేనేత శాలువా పుష్పగుచ్చం పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అంకతి రాజు వల్ల రాజాపేట దేశంలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ఉపసర్పంచి నమిల కేదారి, రాజపేట మండల కాంగ్రెస్ నాయకులు రేగు సిద్ధులు, డాక్టర్ చింతల రవి, గొల్లెన స్వామి, గుర్రం శ్రవణ్, ఆకిరెడ్డి ఆంజనేయులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువ పెరిక కులస్తుల సత్కారం

అంకతి రాజు స్వగ్రామమైన రాజాపేట లో ఆయన స్వగృహం లో పెరిక కుల యూత్ సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమములో పెరిక కుల సభ్యులు బేడిదె రాము,దాచేపల్లి ప్రసాద్,ఆకిరెడ్డి భాస్కర్,దాచేపల్లి శ్రీనివాస్, మేడిశెట్టి సురేష్,గజ్జెల రాజు,వార్డు సబ్యులు మాడిశెట్టి గణేష్,అంకతి భాస్కర్ పాల్గొన్నారు

## క్రికెట్ టోర్నమెంటును నిర్వహించిన సర్పంచ్

**తుర్కపల్లి, జనవరి 16 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గురువారం గ్రామ యువకులకు క్రికెట్ టోర్నమెంటును సర్పంచ్ బొత్త రాములు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుమ్మడి బాలరాజు ,వార్డు సభ్యులు గడిపే నరసింహులు, సాగర్ల ఎల్లేష్ ,జింకల అలివేలు ఎల్లేష్, కలకుంట్ల రజిత సత్యనారాయణ, జింకల శిరీష శ్రీశైలం, మాడిశెట్టి మహేందర్, రమణ బోయిన చందు, శాప పెద్దగొల్ల కిష్టయ్య ,గడిపే ఇస్తారి, గడిపే విజయ్, రమణ బోయిన శ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు

## సంక్రాంతి నోములుగా భగవన్నామ కౌంటర్లు

**రాజాపేట, జనవరి 16, ప్రభాతవార్త:**

సంక్రాంతి పండుగ సందర్భంలో ముత్తయిదువలు సంక్రాంతి నోములుగా భగవన్నామ కౌంటర్లు నోముకున్నారు. రాజపేట మండల కేంద్రంలోని పలువురు ఆర్యవైశ్య మహిళలు అదరాసుపల్లి శ్రీధర్ శర్మ సహకారం ప్రోత్సాహంతో కౌంటర్లు నోముకొని తమ భక్తిని చాటుకున్నారు.

### పోటా పోటీగా గాలిపటాలు ఎగరవేసిన యువత

సంక్రాంతి పండుగ పురస్కరించుకు యువకులు గాలిపటాలు ఎగరవేసి ఉత్సాహంగా గడిపారు. రెండు రోజులపాటు ప్రత్యేకమైన స్థలంలో పోటాపోటీగా గాలిపటాలను ఎగరవేశారు. ప్రత్యేకంగా బాక్స్ ను ఏర్పాటు చేసుకొని ఉత్సాహం కలిగే పాటల మధ్య పతంగులను ఎగురవేశారు.

## మునిసిపాలిటీ నుండి తొలగించి గ్రామపంచాయతీగా గుర్తించాలి...



**ఆలేరు, జనవరి 16,ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ నుండి తొలగించి, గ్రామపంచాయతీ గా గుర్తించాలని బహదూర్ పేట గ్రామస్తులు నిరవధిక నిరసన దీక్షలు శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో బహదూర్ పెట ను ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు చేస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చారని, ఈ హామీని మర్చిపోయారని వాపోయారు. గ్రామపంచాయతీ నుండి మున్సిపల్ లో విలీనమయ్యాక ఎక్కడి వేసిన గొంగడి అక్కడే ఉందని ఉపాధి లేకుండా బతుకుతెరువు కోసం హైదరాబాదుకు వలస వెళ్లే రోజులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలు మునిసిపల్ ఇంటి పన్ను నల్ల పన్ను భారం ముయ్యలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఎమ్మెల్యేకు, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం కు, కలెక్టర్కు వినతి పత్రాలు అందజేసిన సంఘటనలు కూడా ఉన్నాయని , కానీ ఇవేమీ అధికారులు కలెక్టర్ ఎమ్మెల్యే పెడచోని పెడుతూ మా గ్రామాన్ని చిన్న చూపుగా చూస్తున్నారని విమర్శించారు. రేపు నా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు వేయకుండా బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో. దొంతుల సరేష్, ముద్దపాక విజయ్,పర్శి నరేశ్, జంపాల అంజయ్య, కుళ్ళ సాయిలు, వస్పరి బాలనరయ్య, ఖమ్మంపల్లి నరేశ్, హరి ప్రసాద్, దొంతుల రాము, బండ్రు సంపత్, మహిళా లు ఖమ్మంపల్లి బాలమ్మ, కర్రే యాదమ్మ, కోరుటూరి పద్మ, పల్లె రేణుక, వస్పరి యాదమ్మ,గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానం కు రూ. 25,116 కటకం సాయి విరాళం

**రాజాపేట, జనవరి 16, ప్రభాతవార్త**

రఘునాథపురం లోని కోరిన కోరికలు తీర్చే అతి మహిమాన్వితమైన శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ను శుక్రవారం త్రయోదశి మూలా నక్షత్రం కనుమ పండుగ పర్వదినాన్ని పునస్కరించుకొని రఘునాథపురం వాస్తవ్యులు ఆలయ దాతలు సాయి ప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం శ్రీ స్వామి వారిని అమ్మవార్లను దర్శించుకుని అష్టోత్తర శతనామార్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు . కటకం చిన్న వెంకటేశం సాయి ప్రసాద్ లు ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ స్వామివారి శాశ్వత ధూపదీప నైవేద్యం ఫిక్స్ డిపాజిట్ కి ప్రకటించిన రూ,, 25, 116/ రూపాయలను ఆలయంలో శ్రీ స్వామి వారికి సమర్పణ చేసి అనంతరం ఆలయ కమిటీ సభ్యుల భక్తుల సమక్షంలో ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి కి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా కటకం చిన్న వెంకట్నేశ ను వారి కుమారుడు సాయి ప్రసాద్ ,లను ఆలయ వైస్ చైర్మన్ శ్రీ రాచకొండ స్వామి ఆలయ కమిటీ సభ్యులు వారిని శ్రీ స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి అభినందించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిన్న గౌరాయపల్లి సర్పంచ్ భోగా లక్ష్మీనారాయణ రఘునాథపురం మాజీ సర్పంచ్ గాడి పెల్లి శ్రవణ్ కుమార్,సర్పంచ్ పల్లె సంతోష్ ఆలయ కమిటీ సభ్యులు బొద్దుల వెంకటేశం వల్లకాటి బాబురావు సామల భాస్కర్ బింగి శివరాజ్ కటకం సంతోష్ ఉప్పల రమేష్ చింతపండు శ్రీధర్ రావు లు భక్తులు పాల్గొన్నారు.




## శ్రీ సోమేశ్వర ఆలయ అక్రమ రిజిస్ట్రేషన్‌కు వ్యతిరేకంగా నిరాహార దీ




**ఆలేరు, జనవరి 16,ప్రభాతవార్త:**

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో రంభపూరి కర్ణాటక జగద్గురువు గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ అఖిలపక్ష నాయకులు శుక్రవారం నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, శ్రీ సోమేశ్వర స్వామి ఆలయాన్ని రంభపూరి జగద్గురువు తన పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకోవడం సిగ్గుచేటు చర్య అని తీవ్రంగా విమర్శించారు. ఆలయానికి సంబంధించిన అక్రమ రిజిస్ట్రేషన్‌ను వెంటనే వెనక్కి తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ వెంకటేష్, ఉపసర్పంచ్ గొట్టం విజేందర్ రెడ్డి, గంగుల శ్రీనివాస్, ఆరుట్ల లక్ష్మి ప్రసాద్ రెడ్డి, మోత్కూరి ఐలయ్య, బోగ శ్రీనివాస్, గడ్డం నాగరాజు, అరె మల్లేశం, మామిడాల అంజయ్య, జంగస్వామి, బొంకూరి మల్లయ్య, మామిడాల నరసింహులు, పొన్నబోయిన రవి, చెక్క వెంకటేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి అండగా నిలిచిన ఉపసర్పంచ్



**తుర్కపల్లి, జనవరి 16 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ఆకుల చంద్రమ్మ ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబ సభ్యులను ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా దశదినకర్మకు అవసరమైన 50 కిలోల బియ్యము, కిరాణా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం తనకు అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ తనకు తోచిన సహాయ సహకారాలను నిరంతరం అందజేస్తామని అన్నారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మండలం కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోట సురేష్, పాముల రాజు కోట జహంగీర్, బొల్లారం జగదీష్, బండారి శ్రీను, రొయ్యల మధు, సోమల్ల గణేష్ ,తరుణి శ్రీహరి, పట్నం గోపాల్ ,జివిలికపల్లి రాములు పాల్గొన్నారు

## సంక్రాంతి సంబరాల క్రికెట్ టోర్నీ విజేత బేగంపేట బుల్స్ జట్టు

**రాజాపేట జనవరి 16, ప్రభాతవా**

రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో సంక్రాంతి సంబరాలు భాగంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి స్థానంలో నిలిచిన బేగంపేట బుల్స్ జట్టుకు ప్రత్యేక బహుమతి అందజేసి అభినందించారు. సర్పంచి మంత్రాల అనూష సుమన్, పార్టీ సభ్యులు గ్రామ పెద్దలు అభినందించారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

**తిరుమలగిరి జనవరి 16 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బి.హరిప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులకు మరియు సిబ్బందికి రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించిన తిరుమలగిరి సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి రోడ్డు ప్రమాదాలపై పలు సూచనలు చేస్తూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి ఇన్సూరెన్స్ మరియు గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి చేర్చి సమాచారం ఇచ్చే వ్యక్తికి 25000 వేల రూపాయల ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులుగా మీరు కూడా ప్రజలకు అవగాహన కల్పించి భాగస్వాములు కావాలని కోరారు . ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఇతర ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలగిరి మున్సిపాలిటీ నుండి మరో కొత్త జాతీయ రహదారి

**తిరుమలగిరి జనవరి 16 ప్రభాతవార్త.**

రాష్ట్రంలో భువనగిరి, సూర్యాపేట, మహబూబాబాద్, కొత్తగూడెం జిల్లాలను కలుపుతూ ప్రస్తుతం ఉన్న జాతీయ రహదారికి అదనంగా నాలుగు లైన్ల జాతీయ రహదారికి కేంద్ర ప్రభుత్వం అనుమతినిచ్చిందని సూర్యాపేట జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు మేడ బోయినయాదగిరి అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గౌరెల్లి నుండి వలిగొండ,తిరుమలగిరి తొర్రూరు మహబూబాబాద్ ఇల్లంద కొత్తగూడం నుండి భద్రాచలం వరకు గతంలో మంజూరు అయిన 930 పి జాతీయ రహదారికి అదనంగాకొత్తగూడెం నుండి భద్రాచలం వరకు నాలుగు లైన్లుగా విస్తరించి ఉన్నారని చెప్పారు అంతేగాక గౌరెల్లి నుండి మహబూబాబాద్ వరకు ప్రస్తుతం నిర్మితమవుతున్న జాతీయ రహదారిని పునర్వ్యవస్థీకరించినన్నారని తెలిపారు తిరుమలగిరి



మున్సిపాలిటీ కలుపుకొని సిద్దిపేట జిల్లా దుద్దెడ నుండి సూర్యాపేట జిల్లా కేంద్ర ము వరకు ఉన్న ప్రస్తుత ఉన్న రెండు లైన్ల జాతీయ రహదారికి అదనంగా మరో రెండు లైన్లు తో నాలుగు లైన్లో రహదారిగా రూపొందించనున్నారు అని చెప్పారు దేశంలో జాతీయ రహదారులు అత్యంత వేగంగా నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో విస్తరించనున్నాయని చెప్పారు ప్రపంచంలోనే జాతీయ రహదారుల విస్తరణ విషయంలో మూడవ స్థానంలో ఉందని తెలిపారు.తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో నిర్మితమవుతున్న జాతీయ రహదారుల పనులు మరింత వేగంగా పూర్తి చేయాలని అధికా రులను లి ఖిత పూర్వకంగాఫిర్యాదు చేసినట్టు చెప్పారు రహదారుల నిర్మాణం పై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్టుగా చెప్పారు.

## దేశవ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహించడమే ప్రధాని లక్ష్యం

**.మోత్కూర్, జనవరి 16 ప్రభాతవార్త.**

యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే లక్ష్యంగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో 'సంసద్ క్రీడా మహోత్సవం 2025-26 నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ భారీ క్రీడా వేదికను సిద్ధం చేశారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ మార్గదర్శకత్వంలో, నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం మరియు మండల యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి, వారిని రాష్ట్ర మరియు జాతీయ స్థాయికి చేర్చడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ క్రీడా మహోత్సవంలో భాగంగా క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ మరియు ఖో ఖో పోటీలను నిర్వహించనున్నారు. పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు 17వ తేదీ వరకు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, 18వ తేదీన జట్ల ఎంపిక కోసం డ్రా నిర్వహించనున్నట్లు తెలిపారు. అసెంబ్లీ స్థాయి పోటీలు జనవరి 19 నుండి 28 వరకు తిరుమలగిరిలో జరుగనున్నాయి. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన జట్లకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందజేస్తారు. తుంగతుర్తి అసెంబ్లీ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 50,000, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 25,000 నగదుతో పాటు ప్రశంసా పత్రాలను అందజేయనున్నారు. అసెంబ్లీ స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన జట్లు తప్పనిసరిగా పార్లమెంట్ స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుంది. పార్లమెంట్ స్థాయి పోటీలకు సంబంధించిన డ్రా జనవరి 31న నిర్వహించనుండగా, ప్రధాన పోటీలు ఫిబ్రవరి 1 నుండి 5 వరకు భువనగిరిలో జరుగుతాయి. అనంతరం ఫిబ్రవరి 7న భువనగిరి వేదికగా విజేతలకు బహుమతి ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో బిజెపి సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి బిజెపి మీడియా కోఆర్డినేటర్ వై దీన్ దయాల్ కొండ సోమయ్య బిజెపి నాయకులు తదితరులు పాల్గొని, గ్రామీణ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

## ఆర్థిక సహాయం అందజేత

**నూతనకల్.. జనవరి 16 ప్రభాతవార్త..**

మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన దూసరి వెంకట నరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం సర్పంచ్ సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆపదలో ఉన్నవారికి మా వంతుగా మేము సహాయం చేస్తామని ఉప సర్పంచ్ వల్లమల్ల నరేష్ 25 కేజీల బియ్యం అందించగా,స్థానిక వార్డు మెంబర్ కనకం చక్కని ప్రభాకర్ 25 కేజీల బియ్యం ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పురం శ్రవణ్ కుమార్, చింతమల్ల నగేష్, మొలుగూరి సంధ్యరాణి,గుర్రం అనసూర్య,గ్రామ పెద్దలు భాషనపల్లి మల్లయ్య,సురకంటి నర్సిరెడ్డి, గుండగాని వెంకన్న, బొల్క నాగయ్య,గడ్డమీది సత్యనారాయణ,రేసు మల్లయ్య, బొక్క సత్యనారాయణ, పయ్యావుల సురేష్, బాసనపల్లి వెంకన్న,సూరారపు రవి, పయ్యావుల వీరన్న,పయ్యావుల శంకర్,దామల్ల రమేష్,గుర్రం ఉపేందర్,బాషిపంగ మధు, దామల్ల రాజేష్,కనకం వరుణ్, గుర్రం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల భద్రతే పోలీసుల లక్ష్యం

**మద్దిరాల జనవరి16:ప్రభాతవార్త:**

ప్రయాణికుల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్ ఐ వీరన్న అన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందికి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్ఐ వీరన్న మాట్లాడుతూ వాహనదారులు విధిగా హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడప రాదని నిర్లక్ష్యంగా వాహనలు నడిపితే నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నారని పోలీసు వారి నిబంధనలు పాటించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## దశదినకర్మకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు



**.నూతనకల్.. జనవరి 16 ప్రభాతవార్త**

..మండల పరిధిలోని రామలింగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మూరగుండ్ల సైదులు తండ్రి మూరగుండ్ల పెద్ద చంద్రయ్య దశదినకర్మకు శుక్రవారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరై మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్,స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, గ్రామ శాఖ అధ్యక్షులు మొగుళ్ళ వెంకన్న,వార్డు సభ్యులు ఉప్పుల వీరస్వామి యాదవ్,సంగినేని సురేందర్,గోవర్ధన్,బండపల్లి సురేందర్,గోల్కొండ సతీష్, మూరగుండ్ల అనిల్,గోల్కొండ కరుణాకర్,నాయకులు కొచ్చర్ల బాబు,బత్తుల విద్యాసాగర్, గోల్కొండ విశాఖ,కనకటి మహేష్,వీరమల్ల యాదగిరి, బండి అనిల్,రమేష్,కిరణ్, రాంబాబు,సాగర్,సతీష్, లింగయ్య,శ్రీశైలం,వెంకటేష్,గణేష్, నరేష్,మురళి,బాలకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సంక్రాంతి కనుమ వేడుక

**తిరుమలగిరి జనవరి 16 ప్రభాతవార్త**



.తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రజలు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని భోగి సంక్రాంతి కనుమ వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాలతో వేడుకలను నియోజకవర్గం లోని మండలాలలో మరియు గ్రామాలు, పట్టణాల్లోనూ ఘనంగా నిర్వహించారు. ప్రజలు ఉద యాన్నే భోగి మంటలు వేసి సంబరాలు చేసు కున్నారు. పిల్లలకు భోగిపండ్లు తలపై పోసి ఆశీర్వదించారు. మహిళలు వాకిళ్లలో ముగ్గు లు వేసి రంగులు అద్దారు. పిల్లలు పతంగులు ఎగురవేసి సందడి చేశారు. గంగిరెద్దుల వారు డూడూ బసవన్నలతో ఇంటింటికి తిరిగారు. పలు గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళలు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని తమ తమ గృహాలలో పిండివంటలు తయారు చేసుకున్నారు గ్రామాలలో క్రీడలు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతుల ప్రదానం చేశారు.

## వార్డు సభ్యుడిగా గెలిచిన కళింగం యాదవ్‌కు మిత్రుల ఘన సన్మానం



**తిరుమలగిరి జనవరి ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని బండ్లపల్లి గ్రామంలో ఇటీవలి పంచాయతీ ఎన్నికల్లో బండ్లపల్లి గ్రామ వార్డు సభ్యుడిగా విజయం సాధించిన జక్కుల కళింగం యాదవ్‌ను ఆయన పదవ తరగతి మిత్రులు ఘనంగా సన్మానించారు. తమ మిత్రుడు ప్రజా ప్రతినిధిగా ఎన్నికవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పూలమాలలు, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ఆయన చురుకైన పాత్ర పోషించాలని మిత్రులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, యకన్న, సోమేష్, మహేష్, ఉమేష్, సుమన్, బొడ్డు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో విద్యార్థులకు ఆన్లైన్లో అడ్మిషను

**.తిరుమలగిరి జనవరి 16 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని అనంతరం మోడల్ స్కూల్లో ఆన్లైన్లో అడ్మిషన్లు చేసుకోవచ్చని ఆ పాఠశాల ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ తెలిపారు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఆన్లైన్లో ఈనెల 28 నుండి ఫిబ్రవరి నెల 28 వరకు అప్లై చేసుకోవచ్చునని ఆయన సూచించారు ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.



## కబడ్డీ పోటీలు విజయవంతం చేయాలి.

**నేతాజీ యువజన సమాఖ్య వ్యవస్థపాక అధ్యక్షులు దేశిడి నరేందర్ రెడ్డి.**



**సంస్థాన్ నారాయణపురం, జనవరి17 ప్రభాతవాన్తేతాజీ**

సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని సంస్థాన్ నారాయణపురం నేతాజీ యువజన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు దేశిడి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... నేతాజీ జయంతి సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 21వ తేదీ సాయంత్రం లోపు పోటీలలో పాల్గొనేవారు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. 22,23వ తేదీలలో కబడ్డీ పోటీలు నిర్వహించి 23 న సాయంత్రం నేతాజీ జయంతి సందర్భంగా బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. యువకులలో స్ఫూర్తి నింపేందుకే ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు యువజన సమాఖ్య సభ్యులు తెలిపారు. ఈ క్రీడా పోటీలకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని కూడా వెల్లడించారు. ఈ సమావేశంలో నేతాజీ యువజన సమాఖ్య అధ్యక్షులు రుద్ర రాములు, ప్రధాన కార్యదర్శి పబ్బు మాదవులు, కట్ల పద్మాచారి, రాపర్తి సత్యనారాయణ, వీరమల్ల బాలరాజు,మాదగోని గోపాల్, బచ్చునబోని గాలయ్య, పందుల యాదగిరి,వీరమళ్ళ యాదయ్య,గుత్తా శేఖర్ రెడ్డి ముత్యాల అంజయ్య, గడ్డం యాది, పల్లె రాములు తదితరులు ఉన్నారు.

## అర్వపల్లి సర్పంచ్, ఉపసర్పంచ్‌కు కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు



**జాజిరెడ్డిగూడెం, జనవరి 16 (ప్రభాత వార్త):**

అర్వపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ మరియు ఉపసర్పంచ్ మామిడి శ్రీనివాస్ ముదిరాజు గార్లకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివరెడ్డి కేతిరెడ్డి, మూసి చైర్మన్ అలువాల వెంకటస్వామి, జిల్లా సీనియర్ నాయకుడు బైరబోయిన మహారాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు దేరపెల్లి మధు, గ్రామ శాఖ అధ్యక్షులు శివరాత్రి మహేష్ ప్రధానంగా పాల్గొన్నారు. అదేవిధంగా పట్టు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పూల సైదులు, తావిటి సైదులు, తావిటి వెంకన్న, జడ సత్తయ్య, జడ గణేష్, దొరపెల్లి ప్రళయ్, రామవత్ లాలూ, వజ్జే వీరయ్య, అమ్మనగంటి నాగరాజు, తూటిపెల్లి సైదులు, పొట్టేపాక అంజయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలోజు మదనాచారి, కోపోజు వెంకన్న, బిక్షం, కాంగ్రెస్ సేవాదళ్ కార్యవర్గ సభ్యులు మామిడి సురేష్ తదితరులు హాజరయ్యారు.

## ఏలూరి పార్వతి అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**మోతె, జనవరి 17 ప్రభాతవార్త..**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మోతె మండల పరిధిలోని సర్వారం గ్రామంలో ఏలూరి పార్వతి అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.పోటీల్లో విజేతలైన మహిళలకు మొదటి బహుమతిగా కూలర్, రెండో బహుమతిగా డ్రెస్సింగ్ టేబుల్, మూడో బహుమతిగా ప్రెజర్ కుక్కర్‌లను బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూడు నాగేష్ నాయక్, గ్రామ పెద్దలు మిక్కిలినేని పురుషోత్తరావు, గ్రామ యువత నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కాపాడుకుంటాం

**..మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి**



**చౌటుప్పల్, జనవరి 16 ప్రభాతవార్త**

అనారోగ్యానికి గురై హైదరాబాద్ కొత్తపేట లోని అంకురా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చిన్నకొండూర్ గ్రామ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు దోర్నాల నరేష్ కుమారుడు దోర్నాల సాత్విక్ తేజ ను శుక్రవారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించారు. వాళ్ల బాలుడు తల్లిదండ్రులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. హాస్పిటల్ యాజమాన్యంతో, డాక్టర్ తో మాట్లాడి బాలుడికి అందిస్తున్న వైద్యం, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సకాలంలో వైద్యం మంచిగా అందేలా చూడాలని తెలిపారు. బాలుడికి పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని మనోధైర్యంన్ని ఇచ్చి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి వెంట బిఆర్ఎస్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు, దండు మల్కాపూర్ గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్, పార్టీ మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**పొట్టోల్ల శ్యామ్ గౌడ్**

**బీబీనగర్, జనవరి 16 ప్రభాతవార్త:**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ అన్నారు. మండలంలోని పెద్ద పలుగు తండా ప్రీమియంపెద్ద పలుగు తండా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. సంక్రాంతి సందర్భంగా గ్రామస్థాయిలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ వేసి ప్రథమ ద్వితీయ ట్రోఫీలను అందచేశారు. ఈ సందర్భంగా శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి క్రీడలు నిర్వహించడం వలన యువతలో స్నేహాభావం పెరిగి అందరు ఐక్యమత్యంగా ఉండటానికి దోహదపడుతాయి అని చెప్పారు. గ్రామీణ స్థాయిలో ఎంతోమంది నైపుణ్యం గల క్రీడాకారులు బయటకి వస్తారు అని తెలిపారు. యువత చెడు వ్యసనాలకి అలవాటు పడకుండా క్రీడాలలో రాణించాలి అని చెప్పారు . క్రీడలను నిర్వహించిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో భువనగిరి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ్ రెడ్డి, సర్పంచ్ లు ధారవత్ గోపి నాయక్, సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.



చౌటుప్పల్
వార్త



## డ్రైవర్ కుటుంబానికి చేయూత



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 16 ప్రభాతవార్త**

సంస్థ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన సింగపంగా నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.వారి మృతి పట్ల గ్రామంలోని, శ్రీ విఘ్నేశ్వర లారీ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేస్తూ దాన సంస్కారాలకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా నరేష్ మమతలకు చిన్న కూతురు ఉండడంతో అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష రూపాయలు డ్రైవర్స్ యూనియన్ తరపున ఎల్ఐసి లో నరేష్ కూతురు పేరా ఫిక్స్ డిపాజిట్ చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన సింగపంగా నరేష్ కుటుంబానికి ఎల్లవేళలా యూనియన్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని యూనియన్ సభ్యులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాతి జంగయ్య, ( బద్రి ), కోశాధికారి,పందుల శ్రీను, ఉపాధ్యక్షులు,భద్రగోని అశోక్, ఐతరాజు శేఖర్, టేకుమట్ల సైదులు, మంచాల నర్సింహా తదితరులు ఉన్నారు.

## డాక్యుమెంట్ రైటర్ల అరెస్టు

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 16 పభాతవార్త**

అక్రమ చలానాలకు పాల్పడిన ముగ్గురు డాక్యుమెంటరీ అరెస్టు చేసి జ్యూడిషియల్ కష్టడికి పంపినట్లు ఎస్సై జగన్ తెలిపారు.. శుక్రవారం అయన ప్రెస్ నోట్ లొ ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ భారతి యాప్ ద్వారా రైతుల యొక్క భూమి అమ్మకాలు కొనుగోలు చేయడం లో కొంతమంది డాక్యుమెంట్ రైటర్లు తమ స్వలాభం కొరకు రైతులు స్లాట్ బుక్ చేసుకునే సమయంలో రైతుల దగ్గర నుండి గవర్నమెంట్ వాల్యూవేషన్ ప్రకారం కట్టవలసిన చలానా మొత్తాన్ని మొత్తాన్ని తీసుకొని చలానా మొత్తం కట్టకుండా వాటిలో తక్కువ మొత్తంలో ధరణి యాప్ ద్వారా చలానా కట్టినట్లుగా మొత్తం చూపించి గవర్నమెంట్ ఖజానాకు డబ్బులు చేరకుండా మోస పూర్వకంగా వారి ఖాతాల్లో జమ చేసుకున్నారు.ఇటి విషయంపై తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని చౌటుప్పల్ రూరల్ సీఐ ఆధ్వర్యంలో కేసును ఇన్వెస్టిగేషన్ చేసి బాధ్యులైన వంశీ వెంకటేశ్వర్లు, నగేష్, వ్యక్తులను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరిచి జ్యుడీషియల్ కస్టడికి పంపినట్లు ఎస్సై జగన్ తెలిపారు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

## భూభారతి సొమ్మును స్వాహా చేసిన నలుగురి పై కేసు నమోదు

**చౌటుప్పల్, జనవరి 16 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలంలోని భూభారతి రిజిస్ట్రేషన్ లావాదేవీలలో తక్కువ స్టాంప్ డ్యూటీ చెల్లించి పెద్ద మొత్తంలో డబ్బులను స్వాహా చేసి ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి శుక్రవారం ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి మన్మధ కుమార్ తెలిపారు. ఇన్స్పెక్టర్ కథనం ప్రకారం మండల తహసిల్దార్ బి వీరాబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురు డాక్యుమెంట్ రైటర్లు తమ యూజర్ ఐడి లను ఉపయోగించి భూభారతి రిజిస్ట్రేషన్ బుక్ చేసి దురుద్దేశంతో ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసి ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించిన నలుగురిపై కేసు నమోదు చేసి అందులో తాళ్లసింగారం గ్రామానికి చెందిన బాతరాజు తరుణ్ కుమార్ (32), నేలపట్ల గ్రామానికి పాలమాకుల హరీష్ (27) లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లుగా ఇన్స్పెక్టర్ తెలిపారు. మరో ఇద్దరు తొర్పునూరి లింగస్వామి, పసనూరు బసవరాజు ల కోసం గాలిస్తున్నామని, వారిని కూడా అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ మన్మధకుమార్ తెలిపారు.

## గణేష్ ను సత్కరించిన మాజీ ఎమ్మెల్యే సునీత



రాజాపేట జనవరి 16 ప్రభాతవా

రాజాపేట పట్టణ కేంద్రంలో ఒకటవ వార్డు సభ్యులుగా టిఆర్ఎస్ నాయకులు మాడిశెట్టి గణేష్ భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి చేనేత శాలువాతో సత్కరించి అభినందించారు. యువత రాజకీయాల్లోకి రావాలని ఈ సందర్భంగా మరోసారి కోరారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, రాజపేట పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, మదర్ డైరీ డైరెక్టర్ కందిల భాస్కర్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతల పూరి వెంకట్ రామ్ రెడ్డి, మాజీ సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగుని ఉప్పలయ్య గౌడ్, బిళ్ళకుదురు రాజు తదితరులు ఉన్నారు.

## గాయపడిన సట్టు దంపతులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

రాజాపేట, జనవరి 16, ప్రభాతవా



ర్తాజాపేట మండల టీఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, రజని దంపతులు ఇటీవల అగ్ని ప్రమాదానికి గురికాగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పరామర్శించారు. తిరుమలేశా స్వగృహంలో దంపతులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం కుదుటపడే వరకు విశ్రాంతి తీసుకోవాలని ఈ సందర్భంగా సునీత కోరారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, రాజపేట పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, మదర్ డైరీ డైరెక్టర్ కందిల భాస్కర్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతల పూరి వెంకట్ రామ్ రెడ్డి, మాజీ సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగుని ఉప్పలయ్య గౌడ్, బిళ్ళకుదురు రాజు , మాడిశెట్టి గణేష్ తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్యుల సామూహిక పసుపు బొట్టు

రాజాపేట జనవరి 16 ప్రభాతవా

రాజపేట మండల కేంద్రంలోని ఆర్యవైశ్యులు శుక్రవారం సామూహిక పసుపు బొట్టు కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆర్యవైశ్య మహిళలందరూ సమావేశమై పసు

## బొందుగుల పాలకవర్గాన్ని సత్కరించిన మైనారిటీ సంఘం

రాజాపేట జనవరి 16 ప్రభాతవా

రాజాపేట మండలం బొందుగుల గ్రామ పాలకవర్గాన్ని శుక్రవారం మైనారిటీ సంఘం ఆధ్వర్యంలో సత్కరించి అభినందించారు. సర్పంచి పయ్యావుల ఎల్లయ్య ఉపసర్పంచి అబిద్ లతోపాటు

## క్రీడలతోనే యువకులకు మానసిక ఉల్లాసం

తుర్కపల్లి, జనవరి 16 ప్రభాతవార్త



క్రీడలతోనే యువకులకు మానసిక ఉల్లాసం కలుగుతుం దని సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా యువకుల కోరిక మేరకు సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంటును ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, ఎస్సై మహమ్మద్ తాకియోద్దీన్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతోనే శారీరక దారుఢ్యం పెరుగుతుంద,ని క్రీడలతో మంచి ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉద్యోగాలు కూడా సాధించవచ్చు అని అన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి



మునగాల, జనవరి 16, ప్రభాతవార్త :

రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని తాసిల్దార్ సరిత పేర్కొన్నారు. రోడ్డు భద్రత అరైవ్ ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం లో ఉద్యోగులకు హెల్మెట్ వినియోగం సీట్ బెల్ట్ ధరించడం, ప్రమాద సమయంలో గోల్డెన్ హవర్, ప్రయాణ సమయల్ రోడ్డు వినియోగం మొదలగు అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు త్వరితగతిన క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించడం లో పౌరులు బాధ్యతగా ఉండాలని గోల్డెన్ అవర్ రెస్పాన్స్ టైం లో చికిత్స అందించి ప్రాణదాతలు కావాలని కోరారు. అజాగ్రత్తల వల్లనే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నా యని ప్రతి ఒక్కరు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు రక్షణ పొందాలని సూచించారు. హెల్మెట్ ధరించడం సీట్ బెల్ట్ పెట్టుకోవడం మరవద్దని ఇవి రక్షణగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ ఉద్యోగులు రామారావు, స్వప్న పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రామపురం అంబేద్కర్ యూత్ నూతన కమిటీ ఎన్నిక



అనంతగిరి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెంకట్రామాపురం గ్రామ మాలవాడ యువకులు ఏర్పాటుచేసిన సమావేశంలో అంబేద్కర్ యూత్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తుళ్లూరి అనిల్, ఉపాధ్యక్షుడిగా పల్లె తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శిగా తుల్లూరి శ్రీకాంత్, కోశాధికారిగా తుల్లూరి నారెంద్ర బాబు, సహాయ కార్యదర్శిగా తుల్లూరి తిరుపతి రావు, తుల్లూరి ఉదయ్ గౌరవ సలహాదారులుగా తుల్లూరి శ్రీరాములు, పల్లె అశోక్, ప్రాచార కార్యదర్శులుగా కమాళ్ళ గణేష్, తుల్లూరి శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన తుల్లూరి అనిల్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశ సాధనకు కృషి చేస్తానని, యువకులకు అందుబాటులో ఉంటూ వారి లక్ష్యం కోసం నిరంతరం పోరాడుతానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న అంబేద్కర్ యూత్ సభ్యులకు పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. అనంతరం హర్ష బాలు మాట్లాడుతూ యువత కలసి మెలసి ఐక్యామత్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చాన్నారు. యువత చెడు వ్యాసనలకు దూరంగా ఉండి తమదైనా శైలిలో అంబేద్కర్ యూత్ దూసుకు పోవాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో పల్లె చుక్కయ్య, సూదుల సురేష్, పల్లె గోపి, తుల్లూరి నవీన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు,

## విజేతలకు బహుమతి ప్రధానం

కోదాడ టౌన్ జనవరి 15 ప్రభాతవార్త



కోదాడ పట్టణంలో కత్రం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. గోపయ్య గ్రౌండ్ లో ఈ నెల 9న ప్రారంభమైన నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలలో 44 టీములు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. బహుమతి ప్రధానకార్యక్రమం లో బిగ్ బాస్ కాంటిస్టెంట్ సో హై ల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విజేతలకు కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి నిజామాబాద్ ఎక్సైజ్ డివిజన్ కమిషనర్ సోమిరెడ్డి, కోదాడ మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## మొగలాయికోటలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

అనంతగిరి జనవరి 16 ప్రభాత వార్త

మండల పరిధిలోని మొగలాయికోట గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి భోగి ఏర్పాటు చేసి సంబరాలు జరిపారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ లింగా రామతారక సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. ఇట్టి ముగ్గుల పోటీలు లింగ కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ మాజీ సర్పంచ్ లింగ రాఘవరెడ్డి రాజేశ్వర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని చక్కటి ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. జాస్తి సుబ్బారావు హాజరు కాగా ఆయన చేతుల మీదుగా గెలుపొందిన విజేతలకు విలువైన బహుమతులు అందజేశారు. రంగు వల్లుల పోటీల్లో మొదటి బహుమతి మినీ గ్రైండర్, 2వ బహుమతి మిక్సీ, 3వ బహుమతి ప్రెషర్ కుక్కర్ ను గెలుపొందారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ జ్ఞాపికలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డా. సుబ్బారావు మాట్లాడుతూ లింగా కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ లింగా రాఘవరెడ్డి రాజేశ్వరరెడ్డి ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం అభినందనీయమని అన్నారు. ముగ్గులు వేసిన మహిళలకు, గ్రామ ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు వేసిన ముగ్గులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయన్నారు. అందరూ కలిసి ఒకే చోట ముగ్గులు వేయడం వల్ల మానవ సంబంధాల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల మన దేశ నాగారికత సంస్కృతిని కాపాడుకోవచ్చని తెలిపారు

## వాయిల సింగారంలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అనంతగిరి జనవరి 16 ప్రభాత వార్త:

2009 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 17 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మండలంలోని వాయిల సింగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో అట్టహాసంగా జరిగింది. ఆ నాటి స్కూల్ ప్రిన్సిపాల్ మస్తాన్, ఉపాధ్యాయులు కర్ణ, నరేందర్, మోహన్ రావు, కల్పన, గురువులు పాల్గొని, తమ శిష్యులను చూసి ఆనందం వ్యక్తం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 30 మంది పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువులను శాలువాలతో సత్కరించి, వారి అమూల్యమైన బోధనలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ప్రైమరీ స్కూల్ కే పరిమితమైన పాఠశాలను ప్రిన్సిపాల్ మస్తాన్ హయాంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటుకు ఆయన కృషి ఎంతో ఉందన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో గురువుల పాత్ర అనిర్వచనీయమని, స్నేహభావంతో పూర్వ విద్యార్థులందరికీ మరపురాని అనుభూతిని మిగిల్చిందని వారు తెలిపారు

## ఘనంగా గోదాదేవి కళ్యాణం

మునగాల, జనవరి 16, ప్రభాతవార్త :



మండల పరిధిలోని నేలమర్రి లో గోదాదేవి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కల్యాణాన్ని మహోత్సవాన్ని చేశారు. ప్రజలు కన్నుల పండుగ తిలకించడం జరిగింది. సంక్రాంతి పండుగ వచ్చిన ప్రతి ఒక్కరు కళ్యాణం లో పాల్గొనడం తో ఆలయ పందిరి కితకితలు ఆడిపోయింది. గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతిభ కనపరచిన మహిళలకు బహుమతి ప్రధాన చేశారు. మహిళలు ముగ్గులు వేసి రంగులతో తీర్చిదిద్ది చూపర్ల కు ఆకర్షణీయంగా వేశారు.

## పరిశ్రమలకు, అధికారులు సకాలంలో అనుమతులు జారీ చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.**

**సూర్యాపేట, జనవరి16, ప్రభాతవార్త:**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని వి సి హాల్ లో శుక్రవారంజిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ టి.జి.ఐపాస్ కమిటీ" సమావేశంను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వివిధ పరిశ్రమలకు సంబంధించిన అనుమతుల గురిం చి సమీక్షి ంచారు. 49 పరిశ్రమలకు గాను 119 అప్రూవల్స్ వివిధ శాఖల ద్వారా వచ్చాయని వాటిని అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి సంబంధిత అధికారులు నిబంధనల మేరకు ఆమోదించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశం, పథకం కింద 143 మంది లబ్ధిదారులకు రాయితీ మంజూరు చేయడం జరిగిందని,జిల్లాలోని రైసుమిల్లులు, ఫార్మా అలాగే సిమెంట్ పరిశ్రమలు భద్రతా నిబంధనలు,



తీసుకుంటున్న జాగ్రత్తలపైత్వరలోఅధికారులతోయాజమాన్యంతోసమావేశం,ని ర్వహించవలసిందిగా ఆదేశించారు.ఈ సమావేశం లో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ టి. సీతారాం, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ బి. యాదగిరి,డి.పి.ఓ. కె. యాదగిరి , ఆర్ టి ఓ జయ ప్రకాష్ రెడ్డి, యస్. సి డెవలప్మెంట్ అధికారి దయానంద రాణి, యస్. టి డెవలప్మెంట్ అధికారి కె. శంకర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బ్లూ కోట్స్, బీట్ డ్యూటీలను నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అప్రమత్తం గా ఉండాలి

**సూర్యాపేట, జనవరి16, ప్రభాతవార్త:**

సిబ్బందిని సమన్వయం చేయడంలో పోలీస్ కంట్రోల్,రూమ్,విధులు,ముఖ్యమైనదని.జిల్లా,ఎస్పీనరసింహ,తెలియజేశారు . జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఉన్న పోలీస్ సెంట్రల్ కంట్రోల్ రూమ్, పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ల పనితీరును పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ గమాట్లాడుతూ డయల్ 100, పెట్రో కార్, నైట్ పెట్రోలింగ్, హైవే పెట్రోలింగ్, బ్లూ కోట్స్, బీట్ డ్యూటీలను నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అప్రమత్తం చేయాలని సూచించారు. ఎక్కడ ప్రమాదాలు సంభవించిన సమస్యలు వచ్చిన నేరుగా అధిక సంఖ్యలో డయల్ 100 కు ఫిర్యాదులు వస్తున్నాయని ఫిర్యాదుల పట్ల వేగంగా స్పందించి సిబ్బంది బాధితులకు పోలీస్ సేవలు అందించాలని ఆదేశించారు. కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా జిల్లాలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ



అనుమానిత కదలికలు గమనిస్తూ సంబంధిత పోలీసు వారికి సమాచారం అందించి నేరాల నివారణలో కృషి చేయాలని అన్నారు. ప్రతి అంశాన్ని సెంట్రల్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా రాష్ట్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారని వేగంగా సేవలందించడం ద్వారా జిల్లా పోలీస్ శాఖకు గుర్తింపు వస్తుందని సూచించారు. జిల్లా పోలీస్ కంట్రోల్ సెంటర్ నుండి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం, సమన్వయం చేస్తూ కృషి చేయాలన్నారు. ఎస్పీ గ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సెంటర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్ పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్లుండి నుంచి కొత్త సర్పంచ్‌లకు సమగ్ర శిక్షణ

**ఏర్పాట్లను పూర్తి చేస్తున్న అధికార యంత్రాంగం ఒక్కొక్కరికి రూ.5,000 కేటాయింపు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో(ప్రభాతవార్త):**

ఇటీవల ఎన్నికైన గ్రామ సర్పంచ్‌లకు పాలన, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి ప్రణాళికలు, చట్టపరమైన బాధ్యతలు, ప్రజాసేవా విధానాలపై సమగ్ర అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈ నెల 19 నుంచి ఫిబ్రవరి 24వరకు దశలవారీగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి జిల్లాలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఐదు బృందాలుగా విభజించి, ప్రతి బృందానికి ఐదు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 427 మంది సర్పంచ్లకు పోచంపల్లి మండలం జలాల్ పురం గ్రామంలోని శ్రీ రామనంద తీర్థ రూరల్ ఇన్ ట్యూట్ లో శిక్షణ ఇచ్చేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు ఏర్పాటు చేస్తున్నారు

**గ్రామపంచాయతీ పాలన నిర్వహణపై శిక్షణ.**

..పంచాయతీ నిధుల వినియోగం, ఆడిట్ విధానాలుఉపాధి హామీ, పీఎంఏవై, స్వచ్ఛ భారత్, హరితహారం అమలుపారిశుద్ధం, తాగునీరు, విద్యుత్ నిర్వహగ్రామసభల నిర్వహణ, ప్రజాభిప్రాయ సేకరడిజిటల్ పంచాయతీ సేవలు, ఆన్‌లైన్ రికార్డుల నిర్వహఒక్కొక్కరికి రూ.5,000 ఖర్చుప్రతి సర్పంచ్‌కు బస, భోజనం, ప్రయాణం, శిక్షణ సామగ్రి, వనరుల వ్యక్తుల గౌరవ వేతనం తదితర ఖర్చుల కోసం రూ.5,000 వరకు వెచ్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేయనున్నట్లు శాఖ వర్గాలు తెలిపాయి.

**స్పష్టమైన ఆదేశాలు.**

..ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు శిక్షణ నిర్వాణ కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి శిక్షణ ఏర్పాట్లు శిక్షణ కేంద్రాల ఎంపిక, వసతి ఏర్పాట్లు, రవాణా సౌకర్యాలు, భోజన ఏర్పాట్లు ముందుగానే సిద్ధం చేస్తున్నారు. శిక్షణకు హాజరయ్యే సర్పంచుల జాబితాను కూడా ఇప్పటికే సిద్ధం చేశారు.

**పటిష్ఠ గ్రామ పాలన...**

.ఈ శిక్షణ ద్వారా కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాభివృద్ధిలో సమర్థంగా పనిచేయగలరని, అవినీతి రహిత, పారదర్శక పాలన సాధ్యమవుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

**ఎల్లుండి నుంచి ఫిబ్రవరి 24 వరకు శిక్షణ తరగతులు.**

..ఈనెల 19 నుంచి 23 వరకు వలిగొండ మండలంలోని 37 మంది ,పోచంపల్లి మండలంలోని 21 మంది ,తుర్కపల్లి మండలంలోని 33 మంది సర్పంచులచొప్పున శిక్షణ ఇవ్వనున్నారు. ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు బొమ్మలరామ్మార మండలంలో 35 మందికి ,అడ్డగూడూరు మండలంలో 17 మందికి ,ఆలేరు మండలంలో 16 మందికి, రామన్నపేట మండలంలో 24 మంది సర్పంచులు చొప్పున శిక్షణ ఇవ్వనున్నారు. ఫిబ్రవరి 9 నుంచి 13 వరకు భువనగిరి మండలంలో 34 మంది, మోత్కూరు మండలంలో 10మంది ,రాజపేట మండలంలో 23 మంది, యాదగిరిగుట్ట మండలంలో 23 మంది సర్పంచుల చొప్పున శిక్షణ ఇవ్వనున్నారు. ఫిబ్రవరి 17 నుంచి 21 వరకు బీబీనగర్ మండలంలో 34 మందికి, చౌటుప్పల్ మండలంలో 26 మందికి, సంస్థాన్ నారాయణపురం మండలంలో 31 మంది సర్పంచుల చొప్పున శిక్షణ ఇవ్వనున్నారు. ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు గుండాల మండలంలో 20 మందికి ,మోట కొండూరు మండలంలో 20 మంది, ఆత్మకూరు మండలంలో 23 మంది సర్పంచుల చొప్పున శిక్షణ ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.



## రోడ్డు భద్రతపై అవగాహన



**తుంగతుర్తి. జనవరి 16. ప్రభాతవార్త:**

ఎలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమ అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనీ సామాజిక వైద్య కేంద్రంలో ఎస్సై క్రాంతి కుమార్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అన్నారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపరాదని ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించాలని సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. వ్యక్తిగత జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అని కోరారు. రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణిస్తే వారి కుటుంబం రోడ్డున పడుతుందని దిక్కులేని వారు అవుతారని అన్నారు. పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## లింకులను క్లిక్ చేస్తేనే మోసంలో చిక్కుకున్నట్లే

**గుండాల, జనవరి 16 ప్రభాతవార్త:**



గుండాల మండల పరిధిలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని గుండాల మండల ఎస్సై ఎం. తేజం రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.ఇటీవల వాట్సాప్ గ్రూపులు, వ్యక్తిగత చాట్స్‌లో నాకు రూ.5 వేలు వచ్చాయి.ముందుగా నకిలీ అనుకున్నాను. మీరు కూడా ప్రయత్నించండి.. ఈ లింకును పది మందికి ఫార్వర్డ్ చేయండిఅంటూ తిరుగుతున్న సందేశాలు పూర్తిగా మోసపూరితమైనవని ఆయన స్పష్టం చేశారు.ఇలాంటి లింకులను క్లిక్ చేసిన వెంటనే మొబైల్ ఫోన్ హ్యాక్ అయ్యే ప్రమాదం ఉందని, తద్వారా బ్యాంకు ఖాతాల వివరాలు, ఆధార్, ఓటర్ ఐడీ, ఫోన్ నంబర్ వంటి వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ తరహా మోసాల ద్వారా బాధితుల ఖాతాల నుంచి డబ్బు అక్రమంగా విత్‌డ్రా అవుతున్న ఘటనలు నమోదవుతున్నాయని ఎస్సై తెలిపారు. అందువల్ల వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో వచ్చే అనుమానాస్పద లింకులు, ఆకర్షణీయ ఆఫర్లు, బహుమతి సందేశాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మకం పెట్టుకోవద్దని సూచించారు.ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు, ఉచిత నగదు, క్యాష్‌బ్యాక్, లాటరీ, బహుమతుల పేరుతో వచ్చే లింకులను పూర్తిగా దూరంగా ఉంచాలని, అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం

**భువనగిరి శాసనసభ్యులు కుంభం**



**భువనగిరి రూరల్ జనవరి 16 ప్రభాతవార్త:**

రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్ యమని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణం 30వ వార్డులో నిర్మించిన ఇందిరమ్మ గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే లక్ష్ యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, సొంత ఇంటి కల నెరవేర్చి పేద ప్రజల ముఖలలో చిరునవ్వు చూడలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్ యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఆవేస్ చిస్తీ, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## హద్దులు ఏర్పాటు చేయాలంటూ తహశీల్దార్ కు వినతి

కట్టంగూర్, జనవరి 16, ప్రభాతవార్త,

పేద ప్రజలకు,భూమిలేని వారికి ప్రభుత్వం ద్వారా పట్టాలు ఇవ్వడం జరిగిందని, అట్టి భూమికి హద్దులు ఏర్పాటు చేయాలంటూ మండలంలోని పందెనపల్లికి చెందిన పలువురు శుక్రవారం మండల తహశీల్దార్ పుష్పలతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నంబర్ 214లో ఎస్సీ, బీసీ ఇతర నిమ్న వర్గాలకు చెందిన వారికి, భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం అసైన్డ్ కమిటీ ద్వారా పట్టాలు ఇవ్వడం జరిగిందని, కానీ హద్దులు ఏర్పాటు చేయకపోవడం వల్ల కొంతమంది ఆక్రమణదారులు అందులో చొరబడేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అధికారులు తక్షణమే హద్దులు ఏర్పాటు చేసి పట్టాలు పొందిన వారికి న్యాయం చేయాలని, అక్రమంగా పట్టాలను పొందిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకుని అర్హులైన వారందరికీ న్యాయం చేయాలని తహశీల్దార్ కు అందజేసిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో పందెనపల్లి సర్పంచ్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ రెఫరెండం సర్పంచ్ గద్దపాటి దానయ్య, నాయకులు గజ్జి రవి, పూలమ్మ, వసుమతి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేకు సంక్రాంతి శుభాకాంక్షలు

నార్కెట్పల్లి ప్రభాతవార్త

నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశంకు నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్ బెల్లి వెంకన్న గురుస్వామి, నార్కెట్పల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్, రాపర్తి మోహన్ గురు స్వామి తదితరులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని శబరిమల అయ్యప్ప ప్రసాదం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## గౌడ కులస్తుల అభివృద్ధికి సంఘటితం కావాలి

నల్లగొండ, జనవరి 16, ప్రభాతవార్త

గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్( గోపా)ను మండల, గ్రామ స్థాయిలో మరింత విస్తృత పర్చాలని గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (గోపా) రాష్ట్ర ఉపాధ్యక్షులు కారింగుల బిక్షమయ్య గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని గోపా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన 2026 ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను స్థానిక బిసి భవన్ లో గోపా జిల్లా అధ్యక్షులు దంతూరి సైదులుగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పలువురు గౌడ పెద్దలతో కలిసి ఆయన నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కారింగుల భిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని పార్టీలు గౌడ్ లకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లాలో గోపా జిల్లా కమిటీ పక్షాన గోపా సభ్యత్వాలను విస్తృతంగా చేయించి, గోపాను మరింత బలోపేతం చేయాలని సూచించారు. గోపా సభ్యత్వం కలిగిన ప్రతి కుటుంబానికి గోపా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో త్వరలో హెల్త్ కార్డులు జారీ చేస్తామని వెల్లడించారు. అలాగే గోపా జిల్లా అధ్యక్షులు దంతూరి సైదులు గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో గోపా ఆధ్వర్యంలో 3 వేల సభ్యత్వాలకు పైగా నమోదు చేయించి నల్గొండ జిల్లాను రాష్ట్రంలోనే ముందంజలో ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. గోప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు, ప్రమాదవశాత్తు గాయపడిన, పేద గీత కార్మిక కుటుంబాలకు చేయుతనందించే కార్యక్రమాలను త్వరలో చేపడుతామని తెలిపారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గోపా రాష్ట్ర బాధ్యులు సుంకరి బిక్షం గౌడ్, పాలకూరి అశోక్ గౌడ్, కొన్నె శంకర్ గౌడ్, అబ్బగోని రమేష్ గౌడ్, నకిరేకంటి శ్రీనయ్య గౌడ్, గోపా జిల్లా బాధ్యులు నకిరేకంటి కాశయ్య గౌడ్, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య గౌడ్, తండు భాను ప్రకాష్ గౌడ్, జేరిపోతుల భాస్కర్ గౌడ్, సందీప్ గౌడ్, పోలగోని నరసింహ గౌడ్, నేలపట్ల శ్రీధర్ గౌడ్, పోలగాని వెంకటేశ్వర్లు గౌడ్, నర్సింగు వెంకటేశ్వర్లు గౌడ్, జేరిపోతుల శంకర్ గౌడ్, పోగుల నగేష్ గౌడ్, పెద్ది రమేష్ గౌడ్, సమ్మెట తిరుమలేష్ గౌడ్, వట్టికూటి గురుమూర్తి గౌడ్, బోయపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, కాటమ్ రాజు గౌడ్, అయితగోని లక్ష్మీనారాయణ గౌడ్, వీరమల్ల శ్రీనివాస్ గౌడ్, అనంతుల వెంకటేశ్వర్లు గౌడ్, బత్తిని రాజు గౌడ్, అబ్బగోని జలంధర్ గౌడ్, వంగాల జానయ్య గౌడ్, అయితగోని సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 16

నార్కెట్పల్లి మండలంలోని కొండపాక గూడెం గ్రామానికి చెందిన చోలేటి యాదమ్మ అకాల మరణం చెందారు ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మామిడి సుధాకర్ రెడ్డి మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు, జీడిమడ్ల చలపతి రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు, సామ అంజిరెడ్డి మాజీ ఉపసర్పంచ్, దాసరి శివరాజు వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాద్గుల నాగేశ్వర్ రావు వల్కి శంకర్,తిరుగుడు రవి, మామిడి వెంకటరెడ్డి,మేక రమేష్ రెడ్డి ,మొహమ్మద్ బందెల్లి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మినారాయణస్వామి దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక

కట్టంగూర్, జనవరి 16, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం నూతన పాలకమండలి కమిటీని శుక్రవారం జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్టు ఒరుగంటి రమేష్, ప్రధాన కార్యదర్శిగా రెడ్డిపల్లి సైదులు, కోశాధికారిగా కొంపెల్లి సైదులు, ఉపాధ్యక్షులుగా రెడ్డిపల్లి వీరస్వామి, కడవేరు కృష్ణవేణి, కాపుగంటి నరేష్, సహాయ కార్యదర్శులుగా శ్రీరామ్ సంధ్య వీరేశం, కొల్లూరు శివప్రసాద్, బండారు అరుణ్, బత్తిని సత్తయ్య, గుండు రూప, పోగుల శ్రీనివాస్ గౌరవ సలహాదారులుగా కోమటి భాస్కర్, రెడ్డిపల్లి మనోహర్, మీలా వేణుమాధవ్, కార్యవర్గ సభ్యులుగా రుద్రాభట్ల జితేందర్ శర్మ, చిక్కుబుచ్చిబాబు, మీలా శ్రీనివాస్, చెరుకు వెంకన్న, గుడిపాటి పద్మ, కొత్త శోభ, కొంపెల్లి మంగమ్మ, దొరేపల్లి పద్మ, రాపోలు లక్ష్మి, చేగోని వెంకటమ్మ,ఇల్లందుల నరేష్, పబ్బతి మహేష్, తప్సీ నవీన్, చెరుకు నరేష్, రెడ్డిపల్లి నాగరాజు, అయితగోని శివ, గుండు సందీప్, కట్టంగూరు శివ, చిక్కుల్ల మహేష్, చెరుకు రాము, చెరుకు శ్రీను లను ఎన్నుకున్నారు.

## క్రీడా పోటీల విజేతలకు బహుమతుల అందజే త



చిట్యాల రూరల్, జనవరి 16, ప్రభాతవార్త :

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని చిట్యాల మండలంలోని వేంబావి గ్రామంలో నిర్వహించిన వివిధ క్రీడల పోటీల్లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం మాజీ ఎంపీటీసీ జనగాం నర్సింహ గౌడ్, గ్రామ సర్పంచ్ గుణగంటి అలివేలు వెంకటేష్ గౌడ్, దాతలతో కలిసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఐక్యత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నక్క శివ, ముద్దగోని లింగయ్య, పొనుగోటి పాండురావు, గురిజ లింగయ్య, గుండు వెంకన్న, ఒర్సు పాండు, ఉయ్యాల లింగయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబరాన్నీ అంటిన సంక్రాంతి సంబరాలు



నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 16

నార్కెట్పల్లి పట్టణంలో 13 వ వార్డులో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయినటువంటి సంక్రాంతి పండుగ సందర్భంగా వార్డు సభ్యులు మట్టిపల్లి శ్రీను పావని ఆధ్వర్యములో నిర్వహించబడిన పండగ సంబరాలలో వార్డు ప్రజలు ఉత్సాహంగా పాల్గొని అందరూ కలిసిమెలిసి పండగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించి పండుగను ప్రతిబింబించే అందమైన ముగ్గులు వేసిన వారిని విజేతలుగా ఎంపిక చేశారు. సాయంకాలం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ,చిన్నారులచే నృత్య ప్రదర్శన అందరిని అలరించింది . మొదటి బహుమతి బై రోజు కవిత వెంకటాచారి, ద్వితీయ బహుమతి బొబ్బలి వాణి వెంకటరెడ్డి, తృతీయ బహుమతి అద్దంకి కళ్యాణి నరేందర్ తోపాటు సుమారుగా 140 పై చిలుకు మహిళలు బహుమతులు గెలుచుకోవ్నడ జరిగింది. కార్యక్రమంలో మదర్ తెరిసా గ్రామీణ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జూనియన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్నీ ఇంత చక్కగ నిర్వహించ్నడ పట్ల యావత్ 13 వ వార్డు ప్రజానీకం ,నార్కెట్పల్లి పట్టణ ప్రజలు హర్ష వ్యక్త చేశారు. ఇలాంటి కార్యక్రమాలు మును ముందు మరెన్నో నిర్వాహించాలనీ అందరు కోరుకంటున్నారు. కార్యక్రమంలో శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయం చైర్మన్ దోసపాటి ప్రసాద్ విశాలి, చల్లా వాసుదేవ్, రెండోవాడు సభ్యులు పర్రెపటి సైదులు, వార్డు సభ్యులు జిల్లా మహేష్, రామ వెంకటరెడ్డి పావని, తదితరులు పాల్గొన్నారు

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



తుర్కపల్లి, జనవరి 16 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీర్ల ఐలయ్య సహకారంతో ముద్రించిన కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ను ఆవిష్కరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మండల విద్యాధికారిగా మంజూష రాణి

తుర్కపల్లి, జనవరి 16 ప్రభాతవార్త



మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుల్లెల మంజూష రాణి మండల విద్యాశాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలను శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రంలో స్వీకరించారు. ఈ సందర్భంగా పలు యూనియన్ మండల బాధ్యులు పాల్గొని నూతన ఎంఈఓ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల విద్యా వ్యవస్థను మరింత ప్రతిష్ట చేయు మండలాన్ని విద్యారంగంలో ప్రముఖ స్నానం ఉండేలా ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్టియు మండల అధ్యక్షుడు బాసెట్టి విష్ణు ,ప్రధాన కార్యదర్శి సంకేపల్లి సంపత్ రెడ్డి ,డిటిఎఫ్ మండల అధ్యక్షుడు చిందం మహేష్, ప్రధాన కార్యదర్శి కర్రే శ్రీశైలం, కాటబత్తిని అంబదాసు ,ఎంఆర్సి సిబ్బంది శ్రీనివాస్ ,నవిత ,జహంగీర్ పాల్గొన్నారు

## ఘనంగా బాడ్మింటన్ టోర్నమెంట్..



. చింతపల్లి,జనవరి 16,ప్రభాత వార్త

: సంక్రాతి పండుగ సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలోని ఆలూకా జై హింద్ రెడ్డి కళాశాల ప్రాంగణంలో తేరటిపల్లి వెంకటేశ్వర్లు స్మారక బాడ్మింటన్ టోర్నమెంట్ ను తన కుమారుడు శ్రీ సాయి గణేష్ సిల్క్ సెంటర్ తేరటిపల్లి కిషోర్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు బాడ్మింటన్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ పోటీలకు యువత అధిక సంఖ్యలో పాల్గొని క్రీడాకారులు పాల్గొనడంతో క్రీడా చైతన్యం వెల్లివిరుస్తోందన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ఇస్తాయని, యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని కోరారు. అనంతరం గెలుపొందిన విజేతలకు షీల్డ్ లను బహుకరించారు. క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ,చెట్లపల్లి ప్రసాద్, కంచుకట్ల గణేష్, కోమిరిశెట్టి వినోద్, అంజన్ గౌడ్, ఇంతియాజ్, అఫ్రోజ్, వందనపు ఆంజనేయులు, అశ్రఫ్, అబ్దుల్ల,ఎల్లంకి అశోక్, హరీష్, డీజే మున్నా, శ్రీను, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదా కళ్యాణం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 16

బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో గోదా రంగనాథ స్వామి కళ్యాణం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.గత 30 సంవత్సరాలుగా మార్గళి ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ధనుర్మాసం చివరి రోజున శ్రీ గోదా రంగనాథ స్వామివారి కళ్యాణోత్సవం సందర్భంగా భోగి పండుగ రోజు ఆలయ అర్చకులు మరింగంటి లక్ష్మీ నర్సింహా చార్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లకు కళ్యాణంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## రైతులంతా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయాలి

మేళ్ళచెర్వు జనవరి 16 ప్రభాతవార్త:

స్థానిక మండల వ్యవసాయ కార్యాలయములో శుక్రవారం జరిగిన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి జాకోత్ పద్మ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో గల రైతులంతా ఆన్లైన్ ఫార్మర్ రిజిస్ట్రేషనను తప్పనిసరి చేయించాలని కోరారు. భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రైతు పథకాలన్నీ పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అవసరమని అన్నారు. ఆధార్ కార్డు, భూమి పట్టాదారుపాసుపుస్తకములు, ఆధార్ లింకై ఉన్న సెల్ఫోన్ను వెంటతీసుకొని మండలంలోని ఉప వ్యవసాయ అధికారులవద్ద లేక మీసేవ కేంద్రాలలోగానీ, ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకొని 11 అంకెలతో కూడిన యూనిక్ ఐ.డి. నెంబరు పొందాలని అన్నారు. ఎలాంటి ఖర్చులులేకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని తెలిపారు. మండలంలో 11వేల 367మంది రైతులున్నారని నేటికి 4వేల887 మంది ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఇంకా 6 వేల480 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. ఇంకా వివరాలు కావలసినవారు మండల వ్యవసాయ అధికారి సెల్ నెం. 8977755707 తో మాట్లాడి తెలుసుకోవచ్చని వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి.

మఠంపల్లి. జనవరి 16 ప్రభాతవార్త.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరు క్రీడలలో రాణించాలని మఠంపల్లి సర్పంచ్ యేష మల్ల వీరలక్ష్మి ్మ పాపయ్య



అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మఠంపల్లి మండల కేంద్రంలోని సెంటాన్స్ పాఠశాలలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలు వ్యాయామం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఒత్తిడిని జయించవచ్చని ప్రతి ఒక్కరు పాఠశాల స్థాయిలోనే క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు క్రీడలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని నిర్వాహకులకు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆ దూరి స్రవంతి కిషోర్ రెడ్డి గాదె లూర్దు మర్రెడ్డి గాదె జయభారత్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సబీనా పీఈటీలు బాల్ రెడ్డి ముక్కంటి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## రామాలయంలో ముగిసిన ధనుర్మాస ఉత్సవాలు

### వైభవంగా గోదా రంగనాయక స్వామి పవళింపు సేవ

హుజూర్ నగర్ టౌన్, జనవరి16, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ పట్టణం లోని శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ధనుర్మా స మాస ఉత్స వాల ముగింపు పూజ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముం దుగా గోదా రంగనాయక, అమ్మ వార్లను ప్రత్యేకంగా అలంకరించి న వాహనంలో ఊరేగించి అనం తరం అద్దాల మేడను పూలతో ప్రత్యేకంగా అలంకరించి పవళిం పు సేవను శాస్త్రోక్తంగా నిర్వ హించారు. అనంతరం అన్నమ య్య భజన మండలి, ఆలయ స్థానాచారుల కుటుంబ



సభ్యుల తో నిర్వహించిన మంగళహారతు ల కార్యక్రమం రంజింపజేసింది. తదుపరి నీరాజనం మంత్ర పుష్ప ములు, భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగ కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి గుజ్జుల కొం డారెడ్డి, స్థానాచార్యులు శ్రీనివాస చార్యులు, రామకృష్ణమాచార్యు లు, అర్చకులు నరగిరి నాధుని రంగభట్టరా చార్యులు, భాస్కరా చార్యులు, మురళీ కృష్ణమాచా ర్యులు, పట్టణ ప్రముఖులు కోటా సూర్యప్రకాశ్ రావు, గుండా రమే ష్, పొనుగు పాటి అశోక్, బాచి మంచి చంద్రశేఖర్ రామిశెట్టి రా ము, అరవింద్ రెడ్డి, కామిశెట్టి నందయ్య, తిరుపారెడ్డి బిక్షం కిరణ్, ఆ

## శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు.

మఠంపల్లి. జనవరి 16 ప్రభాతవార్త.

మండలంలోని రామచంద్రపురం తండాలో గురువారం ఇరువర్గాల మధ్య జరిగిన గొడవల కారణంగా గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మఠంపల్లి ఎస్సై బాబు అన్నారు. గ్రామంలో గొడవలకు



కారకులైన ఇరువర్గాల వారిని శుక్రవారం హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు ఎదుట బైండోవర్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా పికెటింగ్ ఏర్పాటు చేశామని శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షి ంచేది లేదని స్పష్టం చేశారు.

## తమ్మవరం గ్రామంలో భగ్గుమన్న రాజకీయ పాత కక్షలు

### ఒక వర్గానికి చెందిన యువకులపై మరొక వర్గానికి చెందిన యువకుల దాడి

చింతలపాలెం ప్రభాత వార్త జనవరి 16 :

మండలంలోని తమ్మవరం గ్రామంలో రాజకీయ పాత కక్షలు భగ్గుమనడంతో గ్రామం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఎస్సై సందీప్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం..శుక్రవారం గ్రామంలో ఒక వర్గానికి చెందిన ముగ్గురు యువకులు రాజకీయ పాత కక్షలు నేపథ్యంలో మరొక వర్గానికి చెందిన ఇద్దరు యువకులపై రాళ్లతో, గ్రామస్థులు చూస్తుండగానే దాడి చేశారు. ఈ ఘటనలో శ్రీకాంత్ రెడ్డి అనే యువకుడికి బలమైన గాయాలు



కావడంతో వైద్య నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ దావాఖానాకు తరలించారని, మరో యువకుడు మహేష్ కు స్వల్ప గాయాలయ్యాయన్నారు. శ్రీకాంత్ రెడ్డి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఘటన స్థలాన్ని కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,!!!మునగాల సిఐ రామకృష్ణారెడ్డి,!!!వేళ్ళచెరువు ఎస్ఐ పరమేష్ లు పరిశీలించారని, గ్రామంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ సిబ్బందితో పకడ్బందీగా పికెట్ నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు.

## స్వామివారికి కిరీటాలు బహుకరించిన దాతలు

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 16

నార్కెట్పల్లి మండలంలోని షాపల్లి గ్రామంలో స్వయంభుగా కొలువుదీరిన శ్రీ శ్రీ కమలాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామి అమ్మవారి విగ్రహాలకు హైదరాబాద్ వాస్తవ్యులైన కంచర్ల మధుసూదన్ రెడ్డి దంపతులు రెండు వెండి కిరీటాలను బహుకరించి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి కిరీటాలను స్వామి అమ్మవార్లకు ధరింపజేసి భక్తులను భక్తులకు వేదాశీస్సులు అందజేశారు.ఆలయ అభివృద్ధికి దాతలు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని ఆలయ ప్రధాన అర్చకులు కారంపూడి నరసింహచార్యులు

## యువత క్రీడల్లో రాణించాలి వాక్ క్రికెట్ ను ప్రారంభించిన సర్పంచ్



నార్కట్ పల్లి ప్రభాతవార్త జనవరి 16

యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి అని అన్నారు నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్.నార్కట్ పల్లి పట్టణంలో ఛాంపియన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఖిబాక్స్ క్రికెట్ఖి క్రీడా ప్రాంగణాన్ని నార్కెట్పల్లి సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జేరిపోతుల



భరత్ కుమార్ ప్రారంభించి మాట్లాడుతూ యువతకు స్ఫూర్తినిచ్చే పలు కీలక వ్యాఖ్యలు చేశారు. నార్కెట్పల్లి మండలంలోని యువత క్రీడల్లో అద్భుతమైన ప్రతిభను కలిగి ఉన్నారని, ఇలాంటి బాక్స్ క్రికెట్ వేదికలు వారి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి దోహదపడతాయని ఆకాంక్షించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల్లో రాణించడం ద్వారా పట్టణానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు.ఆయన స్వయంగా బ్యాట్ పట్టి క్రికెట్ ఆడి యువతలో జోష్ నింపారు.ఆధునిక సౌకర్యాలతో బాక్స్ క్రికెట్ అందుబాటులోకి రావడం పట్ల క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఛాంపియన్స్ క్లబ్ నిర్వాహకులు, స్థానిక నాయకులు,పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు, యువత పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహించడం మన అందరి బాధ్యత

నల్లబెల్లి, జనవరి 16, ప్రభాతవార్త

యువత చెడు వ్యసనాలకు వెళ్లకుండా వారిని క్రీడల వైపు మళ్లించి ప్రోత్స హించడం మన అందరి బాధ్యతని నల్లబెల్లి గ్రామ సర్పంచ్ నాగేల్లి జ్యోతి ప్రకాష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించి యువజ్యోతి యూత్ క్లబ్ గౌరవాధ్యక్షుడు దామ సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ వ్యాసరచన ముగ్గుల పోటీల విజయతకు బహుమతి ప్రధాన కార్యక్రమాన్ని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి మాట్లాడుతూ క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని ఆమె పేర్కొన్నారు. గత 26 సంవత్స రాల నుండి నిస్వార్థంగా క్రీడల అభివృద్ధి తన ధ్యేయంగా నిర్విరామంగా ప్రతి సంవత్స రం క్రీడలు నిర్వహిస్తున్న దామ సాంబయ్య ను సర్పంచ్ తో పాటు వక్తలు అభినందించారు. అనంతరం విజేతలకు



బహుమతి ప్రధానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి. అన్నగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నెల్. తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య. ప్రధానోపాధ్యాయుడు యాకూబ్ రెడ్డి. ఉపాధ్యాయులు గోవర్ధన్. రమేష్. మాజీ సర్పంచ్ గుండాల కుమారస్వామి.వివిధ సంఘాల నాయకులు తడక అశోక్ గౌడ్ క్యాతం శ్రీనివాస్.పాండవుల రాంబాబు. కోటగిరి నారాయణ. బహుమతుల దాతలు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాలలో యువజన సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ క్రీడలు నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచు ల చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమం చేపట్టారు. మొత్తంగా సంక్రాంతి పండగ మండలంలోని అన్ని గ్రామాలలో ఆనందోత్స వాల మధ్య వివిధ క్రీడల మధ్య మండల ప్రజలు సంతోషంగా జరుపుకున్నారు.